వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 27, జూన్, 2023 16 పేజీలు


## ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి



16లో.. జిల్లా కలెక్టర్ సి హెచ్. శివలింగయ్య

# వానాకాలం వ్యవసాయ పనులు ప్రారంభం



2 లో..

విత్తనాలు చల్లే పద్ధతికి ప్రాధాన్యత

నారుమళ్లు సిద్ధం చేస్తున్న రైతులు

జిల్లాలో సాగు ప్రణాళిక ఖరారు

రైతుబంధు సాయం కింద రూ. 317.28 కోట్లు విడుదల

ప్రభాతవార్త, నర్సంపేట: తొలకరి పలకరించింది. మృగశిర కార్తె ప్రవేశించిన 10 రోజుల తరువాత తొలకరి పలకరించడంతో రైతులు ఏరువాక ప్రారంభించారు. వానాకాలం వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టారు. నార్లు పోసేందుకు నారుమళ్లు సిద్ధం చేస్తున్నారు. నార్లు చేతికి వచ్చే సరికి నెల రోజుల సమయం పట్టనున్నందున వాతావరణ పరిస్థితులను బట్టి నార్లు పోస్తున్నారు. గత రెండు రోజుల నుండి రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. దుక్కులు దున్నుతున్నారు. ఈసారి తొలకరి వర్షాలు ఆలస్యం కావడంతో వ్యవసాయ భూముల్లో జీలుగు విత్తనాలు చల్లలేదు. అదును దాటడంతో నేరుగా నార్లు పోస్తూ వానాకాలం వ్యవసాయ పనులు చేపట్టారు. కంది, పెసర కూడా ఎక్కడా సాగు చేసిన దాఖలాలు కనిపించడం లేదు. అదునులో వర్షాలు కురవకపోవడంతో మెట్ట పంటలైన కంది, పెసర సాగుకు రైతులు ముందుకు రావడం లేదు. నష్టపోతామేమోనని ఆందోళన



కలెక్టర్ సిక్తాపట్నాయక్ 16లో..

## సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

ప్రభాతవార్త- హన్మకొండ: ప్రజావాణిలో వస్తున్న దరఖాస్తులను ఆలస్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు.

# తవ్వినోళ్లకు తవ్వుకున్నంత మట్టి

మొరం అక్రమ రవాణా ఆపేదేలే అంటున్న అక్రమార్కులు

2 లో..

పగలు పంచాయతీ ఉద్యోగి, రాత్రి అక్రమార్కుని అవతారం

మామూళ్ల ముసుగులో సంబంధిత అధికారులు



ప్రభాతవార్త-పోచమ్మమైదాన్: జంట నగర శివారులో నగరాన్ని ఆనుకోని ఉన్న గ్రామాలలోని చెరువు శిఖం, లావని పట్టా భూములలో తమ సొంత జెసిబిలతో ఎటువంటి అనుమతులు తీసుకోకుండా విచ్చలవిడిగా రాత్రి పగలు తేడా లేకుండా అక్రమ రవాణా దందా కొనసాగిస్తూ ఎటువంటి నెంబర్ ప్లేట్లు లేని ట్రాక్టర్లు, భారీ వాహనాలతో మొరం తరలింపు చేస్తూ ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కుతూ వాల్టా చట్టాన్ని సైతం లెక్కచేయకుండా అధికారుల అండతో బహిరంగంగా మట్టిని అక్రమ రవాణా దందా కొనసాగుతున్న ప్రభుత్వ ఆదాయానికి భారీ గండీ కొడుతున్న ఏ మాత్రం లెక్కచేయని అధికారులు అక్రమ రవాణాను పట్టించుకోకపోవడం లేదని ప్రజలు వాపోతున్నారు.

# తవ్వినోళ్లకు తవ్వుకున్నంత మట్టి



(మొదటి పేజీ తరువాయి..)

తవ్వుకున్నోళ్లకు తవ్వుకున్నంత అన్నట్టుగా చెరువు శిఖం లావుని పట్టా భూములను మట్టి దొంగలు అడ్డాలుగా మార్చుకొని లక్షల్లో డబ్బులు సంపాదిస్తున్నారని గ్రామ ప్రజలు మండిపడుతున్నారు. రాత్రి పగలు తేడా లేకుండా సహజ వనరులను కొల్లగొడుతున్న అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. ఈ పాపంలో కొంతమంది అధికారులకు భాగం లేకపోతే ఇంత బహిరంగంగా మట్టిని తరలించడం అసాధ్యమని ప్రజలు బహిరంగంగా చెప్పుకుంటున్నారు. గతంలో కొందరు మట్టిని బహిరంగంగా తరలిస్తున్నారని ఫిర్యాదులు చేసిన నామమాత్రంగానే అధికారులు స్పందించడం అలాగే కొన్ని వాహనాలను ప్రత్యక్షంగా పట్టుకొని ఆ కొన్ని గంటల్లోనే విడిపించుకోవడం జరిగిందని మరో వైపు ఎటువంటి అనుమతులు లేకుండా ఓ వ్యక్తి అర్వపెల్లి గ్రామంలో వగలు గ్రామపంచాయతీలో ఉద్యోగిగా ఉద్యోగం వెలగబెడుతూ రాత్రి పూట సిద్దాపురం బైరాన్ పల్లి గ్రామాలకు చెందిన మరో ఇద్దరితో జతకట్టి తమ సొంత జెసిబిలతో చుట్టుపక్కల ఉన్న చెరువు శిఖం భూములు, లావుని పట్టా భూములను వదలకుండా దర్జాగా మట్టిని అక్రమంగా తరలిస్తున్న పట్టించుకునే నాధుడే లేదని స్థానికులు ఆగ్రహం చేస్తున్నారు. దీనికి తోడు నగర శివారు చుట్టూ ఉన్న గ్రామాలను ఆనుకొని ఉన్న భూములలో పట్టగొడుగుల్లా అధికారిక వెంచర్లు వెలవడం దీనికి తోడు గ్రామాల్లో పట్టణాల్లో పెద్ద ఎత్తున జరుగుతున్న ఇంటి నిర్మాణాలకు మట్టి అధికంగా ఉపయోగపడడంతో ఈ అక్రమ రవాణా దందా యెధేచ్ఛగా కొనసాగిస్తూ వీరు లక్షల్లో సంపాదిస్తున్నారని ప్రజల ముధ్య గుసగుసలు వినబడుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మేలుకొని ప్రభుత్వానికి లాభం చేకూరేలా ఈ అక్రమ మట్టి రవాణాను అరికట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# వానాకాలం వ్యవసాయ పనులు ప్రారంభం

మొదటి పేజీ తరువాయి

చెందుతున్నారు. ప్రతి ఏటా ఆగస్టు మొదటి వారంలోపు నాట్లు వేయడం పూర్తిగావిస్తారు. ఈలోపు ఆశించిన వర్షాలు కురిసి ఎడమ కాలువ నీరు కూడా విడుదల చేస్తారనే నమ్మకంతో వానాకాలం వ్యవసాయ పనుల్లో భాగంగా నార్లు పోస్తున్నారు. ముఖ్యంగా వ్యవసాయ బోర్లు, బావుల కింద ఎక్కువ శాతం నారుమళ్లు సిద్ధం చేస్తున్నారు. ప్రభుత్వం సబ్సిడీలు ఎత్తివేయడంతో రైతులు బయట అధిక ధరలకు విత్తనాలు కొనుగోలు చేసుకుని సిద్ధంగా ఉంచుకున్నారు. మరో వైపు ఎరువులు, విత్తనాలు సబ్సిడీపై ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. గత యాసంగిలో అకాల వర్షాలు, ఈదురుగాలులకు వరి పంట దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయిన సంగతి తెలిసిందే. ఈ వానాకాలంలోనైనా అదునులో వర్షాలు కురిసి పరిస్థితులు అనుకూలిస్తే ఆశించిన దిగుబడి పొందవచ్చని అనుకుంటున్న రైతులకు నిరాశే ఎదురైంది. ఇప్పుడిప్పుడే రుతుపవనాలు విస్తరించడంతో వాతావరణం చల్లబడి రెండు రోజులుగా అక్కడక్కడా వర్షాలు పడుతుండడంతో రైతులు వానాకాలం వ్యవసాయ పనులకు అంకురార్పణ చేశారు.



# వాసవిక్లబ్ రీజియన్ ఉదయాస్తమాన సేవలు



ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 26 ప్రభాతవార్త :

వాసవిక్లబ్ రీజియన్ నాలుగు నుంచి రెండురోజుల ఉదయాస్తమాన సేవలు ఈనెల 24, 25 తేదీ సాయంత్రంవరకు రీజియన్‌లో ఉన్న వాసవి క్లబ్ వరంగల్, వాసవిక్లబ్ కేసీజీఎఫ్ డాక్టర్స్, వాసవిక్లబ్ అభ్యుదయ, వాసవిక్లబ్ ప్రతాపరుద్ర, వాసవిక్లబ్ వర్ధన్నపేట్ వనిత, వాసవిక్లబ్‌క్వీన్స్ వనిత హన్మకొండలు పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలతో ముగిసినట్లు రీజియన్ చైర్మన్ డాక్టర్ వల్లాల పృథ్విరాజ్ వెల్లడించారు. ఈ కార్యక్రమానికి వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ అంతర్జాతీయ అదనపు కోశాధికారి పుల్లూరి ప్రకాష్ ముఖ్య అతిథిగా విచ్చేసినట్లు తెలిపారు. ఉదయాస్తమాన సేవలలో భాగంగా 12సిమెంట్ బెంచి ప్రజల అవసరార్థం ఉన్న దేవాలయాల్లో, కళాశాలలో పోతన విజ్ఞాన పీఠంలో వేసినట్లు, 60మంది పేద మహిళలకు చీరలు, దోతిలు ఏడుగురు పేదలకు ఒకనెలా సరిపడా గ్రాసం, జైజవాన్, జైకిసాన్ నినాదం మేరకు ఆరుగురు పేద రైతులు కొంతమందికి వ్యవసాయ పనిముట్లు, ఎరువులు, పురుగుమందులు, మాజీ సైనికులకు, పోలీస్ అధికారులకు, శాలువా, జ్ఞాపిక, బోకేసన్మానం చేసినట్లు ఈసందర్భంగా ముఖ్య అతిథి పుల్లూరి ప్రకాష్ మాట్లాడుతూ పేదల సేవలో వాసవిక్లబ్‌లు ఉంటాయి అని, అవసరార్థులకు సమాజ హితానికి క్లబ్‌లు సహకరిస్తాయని, జనహిత కార్యక్రమానికి క్లబ్‌లు ముందు వరుసలో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండా సంతోష్, పుల్లూరు కిషోర్, డా.పి.సుధీర్‌కుమార్, బొద్దు మోహన్‌తోపాటు, క్లబ్ సభ్యులు, మహిళా సభ్యులు, పిల్లలు పాల్గొన్నారు.

# ఉత్తమ వర్కర్‌గా నర్సయ్యను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



తాడ్వాయి ప్రభాతవార్త:

మండలంలోని కాటపూర్ గ్రామంలో ఉన్న ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ప్రాథమిక పాఠశాలలో ఉత్తమ వర్కర్‌గా సేనం నర్సయ్య 1991 నుండి విద్యార్థులకు మంచి భోజనం చేసే విషయంలో గుర్తింపు పొందారు. అలాగే ఎండాకాలం సెలవుల్లో పాఠశాలను పరిశుభ్రంగా తన స్వంత ఇల్లుగా చూసుకున్నారు. సోమవారం పీఏసీఎస్ మండల ఉపాధ్యక్షులు ఇంధారపు లాలయ్య ఆధ్వర్యంలో ఉత్తమ వర్కర్‌గా నర్సయ్యను శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల ఉపాధ్యక్షులు మోరే బిక్షపతి, మండల నాయకులు దాయ వెంకటేశ్వర్లు, సతీష్, వెంకన్న, రాజు, వార్డెన్ లక్కవత్ రామదాసు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఖాతాల్లోకి రైతు బంధు విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం

రాజమల్ల సుకుమార్ బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు

మంగపేట రూరల్ ప్రభాతవార్త:



రైతుల ఖాతాల్లో రైతుబంధు విడుదల చేసినట్లు మండల నాయకులు రాజమల్ల సుకుమార్ తెలిపారు. సోమవారం అకినేపల్లి మల్లారం గ్రామంలో సుకుమార్ మాట్లాడుతూ.. వానాకాలం సంబంధించిన రైతుబంధు సోమవారం నుండి రైతుల ఖాతాల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం జమ చేస్తుందని, ఈ వానాకాలం పంట కోసం 70.54లక్షల మంది రైతులకు రూ.7.877 కోట్ల పెట్టుబడి సాయం సోమవారం నుంచి రైతుల ఖాతాల్లో జమ చేస్తుందని అన్నారు. రైతులకు పెట్టుబడి ఇచ్చి, వ్యవసాయానికి జవసత్వాన్ని ఇచ్చి, తెలంగాణను అన్నపూర్ణను చేసిన కర్షకహితుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. రైతు లోకం హృదయపూర్వక ధన్యవాదాలు చెబుతున్నదని కొనియాడారు. దీనితో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రైవేటు వ్యక్తుల దగ్గర అప్పులు తీసుకోవద్దని రైతుబంధుతో పాటు సంబంధిత బ్యాంకుల్లో రైతు రుణాలు పొంది వ్యవసాయ పనులు చేపట్టాలని రైతులకు మండల అధ్యక్షులు రాజమల్ల సుకుమార్ సూచించారు. రైతుబంధు పథకం ద్వారా రైతులకు వానాకాలం యాసంగి రెండు పంటలకు ఎకరానికి రూ.10వేలు చొప్పున రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడి అందించడం దేశ వ్యవసాయ రంగంలో విప్లాత్మక కార్యచరణగా సత్ఫలితాలనిస్తుందని, దేశంలో ఏ రాష్ట్రంలో చేయని రైతు బంధు, రైతు బీమా, 24 గంటల కరెంట్ మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టారని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ అనుకూల కార్యాచరణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని సుకుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# సమాచారం మాకు బహుమతి మీకు

### -డోర్ స్టికర్‌లు అంటించిన పోలీసులు
### -ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు దుమ్ముగూడెం మండలం గద్దమడుగు గ్రామాన్ని సందర్శించిన భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మావోయిస్టు నిర్మూలనానే లక్ష్యంగా భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఆధ్వర్యంలో దుమ్ముగూడెం సీఐ దోమల రమేష్, పలువురు పోలీసు సిబ్బంది ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు దుమ్ముగూడెం మండలం వలస గొత్తికోయ గ్రామమైన గద్దమడుగు గ్రామాన్ని సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా గడపగడపకు సమాచారం మాకు .. బహుమతి మీకు అనే డోర్ స్టికర్‌లను భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ పోలీసు సిబ్బందితో కలిసి అంటించారు. స్టికర్‌లపై జిల్లా పోలీసు అధికారుల ఫోన్‌నెంబర్‌లను పొందుపరిచారు. ఈ సందర్భంగా గద్దమడుగు గ్రామస్తులతో సమావేశమై భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ .. అభివృద్ధికి ఆటంకాలు కలిగిస్తూ అమాయక గిరిజన యువతను మభ్యపెట్టి, భయపెట్టి తిప్పుకుంటున్న మావోయిస్టులకు దూరంగా ఉండాలని, మావోయిస్టు సమాచారం తెలిసినట్లు అయితే డోర్ స్టిక్కర్‌లపై ఉన్న ఫోన్ నెంబర్‌లను సంప్రదించి పోలీసులకు సమాచారం అందించాలని, అందుకు పోలీసు శాఖ ద్వారా తగిన బహుమతిని పొందవచ్చునని గ్రామస్తులకు తెలిపారు. ప్రశాంతమైన జీవనాన్ని గడపాలని ఆదివాసీలను భయభ్రాంతులకు గురి చేస్తున్న మావోయిస్టుల సమాచారం ధైర్యంగా పోలీసులకు అందించాలని ఆయన గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం ఎస్సైలు కేశవరావు, నర్సిరెడ్డి, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది, దుమ్ముగూడెం పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉరి వేసుకొని యువకుడి ఆత్మహత్య



గూడూరు, జూన్ 26, ప్రభాతవార్త

మండలంలోని బొల్లెపెల్లి గ్రామానికి చెందిన పడిగె వెంకటేష్ (22)తన ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ దిలీప్ తెలిపారు. గత కొంత కాలంగా తాగుడుకు బానిసైన వెంకటేష్ జులాయిగా తిరుగుతూ డబ్బుల కోసం తల్లిదండ్రులను వేధించేవాడని, ఇదే క్రమంలో ఆదివారం రాత్రి కూడా వెంకటేష్ తన తండ్రిని డబ్బులు అడగగా లేవని చెప్పి మందలించడంతో క్షణికావేశంతో వెంకటేష్ అదే రాత్రి ఇంట్లో ఉరి వేసుకొని ఆత మ్రహత్య చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడి తండ్రి భద్రయ్య ఫిర్యాదు మేరకు సోమవారం కేసు నమోదు చేసి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించినట్లు తెలిపారు.

## విద్యుద్ఘాతంతో దుక్కిటెద్దు మృతి



గూడూరు, జూన్ 26, ప్రభాతవార్త

మండలంలోని రాజనపల్లి గ్రామ శివారు కాలనీతండా శివారులో విద్యుద్ఘాతానికి గురై దుక్కిటెద్దు మృతి చెందిన సంఘటన సోమవారం జరిగింది. కాలనీ తండాకు చెందిన జాటోతు రఘు తనకున్న దుక్కిటెద్దులను మేతకై వదిలిపెట్టాడు. మేతమేస్తూ వెళ్లిన ఒక దుక్కిటెద్దు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్‌కు తగలడంతో విద్యుద్ఘాతానికి గురైంది. దీంతో దుక్కిటెద్దు అక్కడికక్కడే మృతి చెందింది. వ్యవసాయసాగుకు సాయపడే దుక్కిటెద్దు మృతి చెందడంతో రైతు కుటుంబం బోరున విలపించింది. దుక్కిటెద్దును కోలో ్పయిన రైతుకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేసారు.

## సీఎం కేసీఆర్, మంత్రి దయాకర్‌రావు చిత్రపటాలకు పాలాభిషేకం



పాలకుర్తి, జూన్ 26 ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం రెండోవిడత దళితబంధు నిధులు విడుదల చేయడంతో సోమవారం మండలకేంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలో హర్షం వ్యక్తంచేస్తూ సీఎం కేసీఆర్, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ దళితుల పక్షపాతి అని, దళితుల సంక్షేమమే కేసీఆర్ ధ్యేయమని, అన్ని వర్గాల సంక్షేమాన్ని సీఎం కేసీఆర్ ముందుకు తీసుకెళ్లుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, దళితసంఘాల నాయకులు విజయ్‌కుమార్, శ్రీనివాస్, గుగ్గిళ్ల యాకయ్య, ఎల్లయ్య, వెంకటేశ్ పాల్గొన్నారు.

## కూచిపుడి నాట్యంలో ప్రతిభ కనపరిచిన అక్షర విద్యార్థులు



నర్సంపేట, జూన్ 26, ప్రభాతవార్త

బాలాజీ విద్యా సంస్థలలో భాగమైన అక్షర స్కూల్ విద్యార్థులు తెలంగాణ అవతరణ దశాబ్ధి ఉత్సవాలలో పలు సాంస్కృత కార్యక్రమాలలో పాల్గొన్నారు.అందులో అక్షర పాఠశాల విద్యార్థులు ఎల్‌కెజి చదువుతున్న ఆధ్యారెడ్డి, చార్వి, ప్రశంస, 3వ తరగతి చదువుతున్న మనోగ్న కుచిపుడి నాట్యం చేసి ఎంతో ప్రతిభ కనపరిచారు.వీరు దశాబ్ధి ఉత్సవాలలో అంతర్జాతీయ స్వర్ణ నంది సాహితి పురస్కారాలను గెలుచుకున్నారు.ఈ సందర్భంగా బాలాజీ విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఏ.రాజేంద్ర ప్రసాద్‌రెడ్డి,విద్యార్థులను సత్కరించి అభినందించారు.ఇలాంటి ఎన్నో బహుమతులను గెలువాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో అక్షర ది స్కూల్ ప్రిన్సిపాల్ ఆర్.జ్యోతి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని చిన్నారులకు అభినందనలు తెలియజేశారు.

## విద్యార్థుల నైపుణ్యం పెంపొందించాలి



దుగ్గొండి, జూన్ 26, ప్రభాతవార్త

విద్యార్థుల నైపుణ్యం పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలని మండల విద్యాశాఖాధికారి చదవుల సత్య నారాయణ అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో సోమవారం విద్యార్థులతో పఠన కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుల్లో వెనుకబడిన వారిని ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. చదవడం రాయడం చేయించాలన్నారు. అనంతరం ఎంఆర్‌పిఎస్ భవనంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా చేయాలన్నారు. విద్యార్థుల హాజరు శాతం పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్‌కుమార్, దుర్గాప్రసాద్, ఉపాధ్యాయులు సుధాకర్‌రెడ్డి, సురేష్, రాజిరెడ్డి, వీరేందర్, ఈదుల వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పఠనోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



చెన్నారావుపేట, జూన్ 26, ప్రభాతవార్త

విద్యాశాఖ ఆధ్వ ర్యంలో నూతనంగా తల పెట్టిన పఠనోత్సవ కార్యక్రమాన్ని విజ య వంతం చేయాలని ఎంఇవో రత్నమాల అన్నారు. ఈ వేడుకలు ఈ నెల 26 నుంచి జులై 31 వరకు కొనసాగనున్నాయి. ఇందులో భాగంగా చెన్నారావుపేట ప్రభుత్వ పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఇవో మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రయోజకులను చేయాలన్నారు. దారాలంగా చదవడం, రాయడం నేర్పించాలన్నారు. ముఖ్యంగా ప్రార్ధన సమయంలో తెలుగు, ఆంగ్ల కథలు చదివించాలన్నారు. చదువుల్లో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అలాగే విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్ మోహన్‌రావు, కాంప్లెక్స్ హెచ్ఎం రజిని, పాఠశాల హెచ్ఎం మల్లయ్య, వివిధ సంఘాల బాధ్యులు, ఉపాధ్యాయులు రవీందర్‌రెడ్డి, భద్రయ్య, సురేందర్‌గౌడ్, బాలాజీరావు, రమణయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## పుస్తకపఠనంతోనే విద్యార్థులకు మేలు

నోడల్ అధికారి బోల్లె శ్రీనివాస్



వెంకటాపురం(నూగూరు), జూన్23, ప్రభాతవార్త:

విద్యార్దులు పుస్తకపఠనంతోనే మంచి ఫలితాలు సాధించడంతోపాటు విద్యార్దులు చిన్న తరగతుల నుండే ఇటువంటి పద్దతులు పాటించడం ద్వారా విద్యార్దులకు మేలు అని నోడల్ అధికారి బొల్లె శ్రీనివాస్ అన్నారు.మండల కేంద్రంలోని స్దానిక రంగరాజపురంకాలనీలోని పాఠశాలలో ప్రభుత్వ అదేశాల మేరకు పుస్తకపఠనోత్సవ కార్యక్రమంను సోమవారం నాడు అయన ప్రారంభించారు.విద్యార్దులు ధారళంగా చదవడం,వారు స్వాంతత్ర్య పాఠకులుగా ఎదిగేలా చూడడం పుస్తకాల పట్ల విద్యార్దులకు మక్కువ పెరిగే విధంగా చూసి వారి అభిరుచికి తగ్గట్టుగా ప్రోత్సహించడం ఈకార్యక్రమం ముఖ్యఉద్దేశ్యం అన్నారు ఈకార్యక్రమంలో ఉపాద్యాయులు సూజాత, శ్యామల, భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గోన్నారు.

## రద్దు చేసిన అంకన్నగూడెం బస్సును నడిపించాలి

### కలెక్టరేట్‌లో వినతి పత్రం ఇచ్చిన సర్పంచులు

ములుగు, జూన్ 26, ప్రభాతవార్త :

రద్దు చేసిన అంకన్నగూడెం బస్సును యధావిధిగా నడిపించాలని కోరుతూ ఏజెనీ ్స గ్రామాల సర్పంచులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధికారికి సోమవారం వినతి పత్రం అంజేశారు. ఏజెన్సీ సర్పంచ్‌లు మాలోతు రవీందర్, పారిజాతం, పిడబోయిన స్వామి, ఒద్దుల లక్ష్మీ, డబగట్ల జయమ్మ, చింతల శ్యామల లు మాట్లాడుతూ అంకన్న గూడెం బస్సును రద్దుచేయడంతో 12 గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వ్యవసాయం పనులు, పాఠశాలలు ప్రారంభం కావడంతో ప్రజలు, ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఏజెన్సీ వాసుల సౌకర్యం దృష్ట్యా పాత సమయాలతోనే బస్సును పునరుద్ధరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఏజెన్సీ నాయకులు గుండెబోయిన రవిగౌడ్, గుట్టమీది ముసలయ్య, ఆలయ ప్రచార కార్యదర్శి, గుండమీది వెంకటేశ్వర్లు, యాట విజయ, ఆగబోయిన పోతయ్య తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ పండుగ ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్షా



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

రానున్న బక్రీద్ పండుగ ఏర్పాట్లపై సోమవారం సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జంతు సంరక్షణ సమితి సూచనల పశువుల అక్రమ రవాణా గోవధ నిషేధం గురించి తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు వివరించారు. జంతు సంరక్షణ ద్వారా అనేక ఉపయోగాలు ఉన్నాయని రైతులకు పాడి పరిశ్రమ అభివృద్ధికి దోహదపడతాయని రైతులు ఆర్థిక లాభాలు పొందుతారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ దేవేందర్‌రెడ్డి, జిల్లా పశువైద్య అధికారి డాక్టర్ మనోహర్, డీపీవో రంగాచారి, జడ్పీ సీఈవో వసంత, ఆర్డీవో శ్రీనివాస్, డీఎం మార్కెటింగ్ నాగేశ్వర శర్మ, మున్సిపల్ కమిషనర్ రజిత, పశువద్య అధికారులు నర్సయ్య పాల్గొన్నారు.

# పెట్టుబడి పేరుతో రైతుల నడ్డి విరుస్తున్న బిఆర్ఎస్

**-రైతు సంక్షేమ ప్రభుత్వం కాంగ్రెస్‌తోనే సాధ్యం**

**-ఏఐసిసి కార్యదర్శి, ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**



మల్హర్‌రావు, జూన్ 26, ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వం పెట్టుబడి సాయం పేరుతో రైతులను నడ్డి విరిచే విధంగా వ్యవహరిస్తుందని ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు విమర్శించారు. సోమవారం మండలంలోని పెద్దతూండ్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అజ్మీర సాలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పరామర్శించారు. అధైర్యపడొద్దని అండగా ఉంటామని భరోసా కల్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రైతుబంధు పేరుతో రాష్ట్ర ప్రభుత్వం రైతులను నిలువునా దోచుకుంటుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో రైతులకు రుణమాఫీతో పాటు అనేక సబ్సిడీ కార్యాక్రమాలు, డ్రిఫ్ ఇరిగేషన్ సబ్సిడీ విత్తనాలు, ఎరువులు కొనుగోలు సబ్సిడీ, రైతు రుణమాఫీ పథకం తదితర పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని అన్నారు. రైతుబంధు సాయంతో రైతులకు కనీస మద్దతు ధర కల్పించకుండా కేసిఆర్ ప్రభుత్వం రైతులను నిలువునా మోసం చేస్తున్నారని విమర్శించారు. ఈకార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డి, ఎంపిపి చింతలపల్లి మల్హర్‌రావు, సర్పంచ్ రాజు నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు బడితెల రాజయ్య, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దండు రమేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మంత్రి రాజసమ్మయ్య, నాయకులు కిషన్ నాయక్, ప్రభాకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.




## అసత్య ప్రచారాలకు గ్రూపు అడ్మిన్‌దే బాధ్యత

**-పలిమెల ఎస్ఐ కె.అరుణ్**

పలిమెల, జూన్ 26, ప్రభాతవార్త

సోషల్ మీడియా, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ గ్రూపుల్లో అసత్య ప్రచారాలకు అడ్మిన్‌నే బాధ్యత వహించాల్సి ఉంటుందని పలిమెల ఎస్ఐ కె.అరుణ్ సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. గ్రూపు సభ్యులు మేసేజ్‌లను ఎడిట్ చేయడం, క్రియేట్ చేయడం వంటివి చేస్తే అడ్మిన్‌దే పూర్తి బాధ్యత ఉంటుందన్నారు. గ్రూప్‌లలో పంపిస్తున్న సందేశాలు ఇతరుల మనో భావాలను దెబ్బతీసే విధంగా, గ్రామాల్లో ఉన్న ప్రశాంత వాతావరణం చెడగొట్టేలా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా అసత్య విషయాలు ప్రచారం చేసే విధంగా ఉంటే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో ఉన్న ప్రశాంత వాతావరణం చెడగొట్ట వద్దని, గొడవలు సృష్టించే విధంగా ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## చెక్ పవర్ రెండవ సంతకం దారునిగా లక్ష్మణ్‌గౌడ్



కాటారం, జూన్ 26, ప్రభాతవార్త

కాటారం గ్రామ పంచాయతీ చెక్ పవర్ రెండవ సంతకం దారునిగా బుర్ర లక్ష్మణ్ గౌడ్‌ను నియమించినట్లు సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈమేరకు కాటారం రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో వార్డు సభ్యులు బుర్ర లక్ష్మణ్ గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా స్పెషల్ ఆఫీసర్, మండల పంచాయతీ అధికారి ఆర్.ఉపేంద్రయ్య సమక్షంలో నియామకం జరిగిందని తెలిపారు. ఈసందర్భంగా బుర్ర లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ..నాయొక్క నియామకంకు సహకరించిన ప్రతి ఒక్కరికి, వార్డు సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ప్రకటించారు. గ్రామ పంచాయతీ అభివృద్ధికి సహకరిస్తానని తెలిపారు. అదేవిధంగా కాటారం ఇంచార్జ్ సర్పంచ్ నాయిని శ్రీనివాస్, ఎంపిటీసీ తోట జనార్ధన్‌ల ఆధ్వర్యంలో వార్డు సభ్యులు లక్ష్మణ్ గౌడ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాటారం పంచాయతీ కార్యదర్శి షఫీర్ ఖాన్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# పోడు రైతులకు 30నుంచి పట్టాల పంపిణీ

**-12గ్రామాల్లో 290మంది గిరిజనులకు పోడు పట్టాలు**

**-మహదేవపూర్ ఎంపిపి బి.రాణిబాయి-రామారావు**

మహదేవపూర్(కాటారం), జూన్ 26, ప్రభాతవార్త

గత కొన్నేళ్లుగా పోడు భూముల్లో సాగు చేసుకుంటున్న రైతులకు కేసిఆర్ ప్రభుత్వం ఈనెల 30నుంచి పోడు పట్టాల పంపిణీ చేస్తుందని మహదేవపూర్ ఎంపిపి బి.రాణిబాయి-రామారావు సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 30న కొమురంభీం ఆసిఫాబాద్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల



చంద్రశేఖర రావు పోడు పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారని ఎంపిపి రాణిబాయి-రామారావు పేర్కొన్నారు. మహదేవపూర్ మండలంలోని 12గ్రామాల్లోని 290మంది గిరిజనులకు పోడు పట్టాలు పంపిణీ చేస్తామని, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా చేతుల మీదుగా పోడు రైతులకు పట్టాలు పంపిణీ చేస్తామని ఎంపిపి ప్రకటనలో తెలిపారు. పోడు పట్టాలు పొందిన గిరిజన రైతులు రైతుబంధు కోసం వ్యవసాయ శాఖ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని, పోడు రైతులకు రైతు బంధు, రైతు భీమా వర్తిస్తుందని ఎంపిపి తెలిపారు. పోడు సమస్యకు పరిష్కారం చేయాలన్న ముఖ్యమంత్రి కేసిఆర్ సంకల్పానికి గిరిజనులు కృతజ్ఞులై ఉండాలని ఎంపిపి రాణిబాయి -రామారావు అభిప్రాయపడ్డారు.

## కాటారం వార్త

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

**-వైద్యాధికారి డాక్టర్ సందీప్**

**-ప్రేమ్‌నగర్‌లో వైద్యశిబిరం ఏర్పాటు**

మహాముత్తారం, జూన్ 26, ప్రభాతవార్త



సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని వైద్యధికారి డాక్టర్ సందీప్ తెలిపారు. సోమవారం మండలంలోని ప్రేమ్‌నగర్‌లో వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామంలోని 13మందికి రక్త పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. మొత్తం 49మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఈసందర్భంగా వైద్యధికారి డాక్టర్ సందీప్ మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ తమ ఇంటి చుట్టు పక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన నీరు త్రాగాలని అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో వారితో పాటు ఎపిడమిక్ సబ్ యూనిట్ అధికారి రమేష్, టీం సభ్యులు పరమేష్, సతీష్, గోపికృష్ణ, హెల్త్ అసిస్టెంట్ రవీందర్, ల్యాబ్ టెక్నీషియన్ సాగర్, ఏఎన్ఎం సులోచన, ఆశా వర్కర్ సుజాత పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

**-25కేజీల బియ్యం అందజేత**

కాటారం, జూన్ 26, ప్రభాతవార్త



ఏఐసిసి కార్యదర్శి, మాజీమంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబుల ఆదేశాల మేరకు కాటారం మండలంలోని దేవరాంపల్లి గ్రామంలో సోదరి సమ్మయ్య తల్లి మృతి చెందగా కాంగ్రెస్ నాయకులు మంత్రి విజయ-రాజు ఆధ్వర్యంలో పరామర్శించారు. మృతురాలి ఆత్మశాంతి చేకూర్చాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం వారి కుటుంబానికి 25కేజీల బియ్యం బస్తాను అందజేశారు. ఈపరామర్శల్లో వారి వెంట గ్రామ కమిటీ అధ్యక్షుడు తూటి నారాయణ, యూత్ అధ్యక్షుడు నంది శశి కుమార్, ఉపాధ్యక్షుడు సోదారి క్రాంతి కుమార్, కాంగ్రెస్ నాయకులు పాగే రవి, మధు తదితరులు ఉన్నారు.

## కోటగుళ్లకు రూ.60వేలతో ఏసీ బహుకరణ

గణపురం, జూన్ 26, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లకు సోమవారం గణపురం వాస్తవ్యులు వెనిశెట్టి రాజకుమారి, పంచాక్షరయ్య దంపతులు రూ.60వేలతో ఏసీని బహుకరించారు. గణపురం మండలకేంద్రానికి చెందిన రాజకుమారి పంచాక్షరయ్య దంపతులు వ్యాపార రీత్యా వరంగల్‌లో నివాసముంటున్నారు. జన్మనిచ్చిన ఊరిపై మమకారంతో కోటగుళ్ల ఆలయానికి ఏసీని బహుకరించినట్లు వారు తెలిపారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు మునునూరు నరేష్ వారికి ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలను అందజేసి ఘనంగా సన్మానించారు. ఆలయానికి ఏసీని బహుకరించిన రాజకుమారి పంచాక్షరయ్య దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. ఈకార్యక్రమంలో పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షుడు మామిళ్ల మల్లికార్జున గౌడ్, కమిటీ సభ్యులు నవీన్, గణేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# గోవధ జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి




రాయపర్తి, జూన్ 26, ప్రభాతవార్త
గోవ జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ సోమవారం మండలంలోని జింకరాంతండా గ్రామంలో శివశక్తి గోశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సందర్భంగా చట్టవిరుద్ధంగా గోవధ జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత శాఖలను ఆదేశించాలని అన్నారు. బక్రీద్ పండుగకు కనీసం 10 రోజులు ముందుగానే ఈ ఆదేశాలు జారీ చేయాలని బక్రీద్ ముందు అంతరించిపోతున్న ఆవులు, దూడలకు షెడ్లను నిర్మించడం ద్వారా పునరావృతం అందించాలని అన్నారు. అక్రమ వధకు పాల్పడుతున్న కసాయి కార్యకలాపాలను గమనించి వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి ప్రత్యేక పోలీసు బృందాలు, టాస్క్‌ఫోర్స్‌ను నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత హిందు మహాసన సభ్యులు కమలేష్‌దాను, మహారాజ్ గోశాల నిర్వాహకులు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.






## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఉషాదయాకర్‌రావు

రాయపర్తి, జూన్ 26, ప్రభాతవార్త
మండలంలోని తీర్మాలాయపల్లి గ్రామంలో ఐకేపీ సీఏ చీదురాల రాణి భర్త చీదురాల మారయ్య ఇటీవల పిడుగుపాటుతో మరణించగా సోమవారం వారి దశ దిన కర్మ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సతీమణి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు పాల్గొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, సర్పంచ్ గజవెల్లి అనంతప్రసాద్, ఉపసర్పంచ్ గుడి యుగేందర్‌రెడ్డి, గ్రామస్తులు ముద్రబోయిన వెంకటేశ్వర్లు, వశపాక కుమారస్వామి, మల్లయ్య, వశపాక చిన్న యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



## మహిళలతోనే మార్పు సాధ్యం

**- జిల్లా సంక్షేమ అధికారి కే.మధురిమ**

ప్రభాతవార్త- హన్మకొండ:
మహిళలతోనే మార్పు సాధ్యమని జిల్లా సంక్షేమ అధికారి కే.మధురిమ అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా, వ్యతిరేక దినోత్సవం సంవత్సర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో మాట్లాడుతూ సమాజం ప్రగతి భాటన పరుగులు తీయాలంటే మహిళలు పూనుకోవాలని, కుటుంబ వ్యవస్థలో తల్లిదండ్రుల పాత్ర ప్రధానమని వారి పిల్లలకు నైతిక విలువలను చిన్ననాటి నుండి అలవర్చాలని అన్నారు. యాంత్రిక జీవితంతో తలమునుకలై పిల్లలు ఏం చేస్తున్నారో తెలుసుకోలేని పరిస్థితి ఉన్నప్పుడు స్నేహితుల ప్రభావం, సోషల్‌మీడియా ప్రభావంతో యువత మత్తు పదార్థాలకు బానిసలై భవిష్యత్తు జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని, కుటుంబ వ్యవస్థలో నైతికత దిగజారకుండా చూసుకున్నప్పుడు ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కావన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా.సాంబశివరావు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు కజాంపురం దామోదర్, ఇన్‌స్పెక్టర్ సుజాత, సైకాయాట్రిస్ట్ డా.శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యల సాధన కోసం సమ్మె నోటీసు



పర్వతగిరి, జూన్ 26, ప్రభాతవార్త
పర్వతగిరి మండల కేంద్రంలో సోమవారం తెలంగాణ గ్రామ పంచాయతీ అండ్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్(సిఐటియు) మండల అధ్యక్షులు నకరకంటి రామచందర్ ఆధ్వర్యంలో ఎంపీడీవో చక్రాల సంతోష్ కుమార్‌కు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ జూలై 6 నుండి రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మె చేపడుతున్నామని అన్నారు. గ్రామ పంచాయతీ సిబ్బంది అందర్నీ పర్మినెంట్ చేయాలని, జీవో నెంబర్ 60 ప్రకారం పంచాయతీ ఉద్యోగ కార్మికులకు వేతనాలు ఇవ్వాలి, కరోబార్ బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శిగా నియమించాలి. మల్టీ పర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలి, ప్రమాదంలో మరణించిన కార్మికుని కుటుంబానికి 10 లక్షల నష్టపరిహారం ప్రభుత్వమే చెల్లించాలి, కొత్తగా కార్మికులను నియమిస్తే గ్రామ పంచాయతీ తీర్మానం డిపిఓ అనుమతి తర్వాత నియామకాలు జరగాలి, పిఎఫ్‌ఈఎస్ఐ ప్రమాద భీమా గ్రాడ్యుటీ గుర్తింపు కార్డు ఇవ్వాలి. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వెంకన్న, పి మహేందర్, మౌనిక, యాకయ్య, కుమారస్వామి, రాజు, దేవేందర్, దీనయ్య, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్వతంత్ర జర్నలిస్ట్ తులసిచందుకు అండగా నిలుద్దాం



ప్రభాతవార్త- హన్మకొండ:
స్వతంత్ర జర్నలిస్ట్ తులసి చందుకు అండగా నిలుద్దామని మనువాద, మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాడుదామని హన్మకొండ ప్రజా సంఘాల జేఏసి పిలుపునిచ్చారు. సోమవారం హన్మకొండ ప్రజా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో స్వతంత్ర జర్నలిస్ట్ తులసిచందర్‌ను మనువాద మతోన్మాద శక్తుల ఫోన్ కాల్ బెదిరింపులు, వేదింపులను నిరసిస్తూ అంబేద్కర్ విగ్రహం ఎదుట చందు తులసి నీకండగా మేమున్నాం అంటూ ప్రజా సంఘాల సామూహిక సంఘీభావ ప్రకటన చేశారు. అనంతరం మానవ హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి హరికృష్ణ మాట్లాడుతూ కిరాయి రాతల కూతలతో జర్నలిజాన్ని ట్రోల్ చేస్తున్న ముఠాలకు తగిన గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ప్రజాస్వామిక వాదులపై ఉందన్నారు. ట్రోల్ మూకలను కఠినంగా శిక్షించాలని ముక్త కంఠంతో డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్య క్రమంలో మానవ హక్కుల వేదిక పౌర హక్కుల వేదిక స్వచ్ఛంద వేది, తెలంగాణ టీచర్స్ ఫెడరేషన్, వివిధ విద్యార్థి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అన్ని పనులు పూర్తి చేయాలి: సీఎండి

ప్రభాతవార్త- హన్మకొండ:



దత్తత గ్రామాల్లో విద్యుత్ పనులపై సమీక్షిస్తూ పా రామీటర్ల పరంగా అన్ని పనులను పూర్తి చే యాలన్నారు. కాలిపోయిన, పనిచేయని మీటర్ల ను పూర్తి చేయాలన్నారు. కాలిపోయిన పనిచేయటి మీటర్లను మార్చాలని విద్యుత్ సంస్థ సీఎండి అన్నమనేని గోపాల్‌రావు అన్నారు. సోమవారం విద్యుత్ భవన్ నక్కగుట్టలో డైరెక్టర్లు, బి. వెంకటేశ్వరరావు, పి.గణపతి, పి.సంధ్యారాణి, పి.మోహన్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, వరంగల్, మహబూబాబాద్ జిల్లాల ఎస్ఈలతో, డీఈలతో, ఎస్ఏవోలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలను విద్యుత్ అంతరాయం లేని గ్రామాలుగా తీర్చిదిద్దాలని ఎలాంటి సమస్యలైన దానిపై విద్యుత్ సిబ్బంది దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ డైరెక్టర్లు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజిని ఏర్పాటు చేయాలి

ప్రభాతవార్త- హన్మకొండ:



వరంగల్ అండర్ గ్రౌండ్ డ్రైనేజి వ్యవస్థ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్‌కు బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్‌రెడ్డి 5వ బహిరంగ లేఖ రాశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ మహానగరం తెలంగాణ రాష్ట్రంలోనే రెండవ అతిపెద్ద నగరం, 400 ఏళ్ల పాటు కాకతీయ రాజధానిగా విలసిల్లిన నగరం, కానీ, ఉమ్మడి రాష్ట్రంలో ఎంతగానో నిర్లక్ష్యానికి గురైంది. ప్రత్యేక తెలంగాణ వస్తేనైనా మన ప్రాంతం బాగుపడుతుందని ఎన్నో కళలు కన్నాం అయినప్పటికీ గడిచిన 9 ఏళ్లలో ఆ దిశగా అడుగులు పడలేదు. తెలంగాణ రాష్ట్రానికే రెండవ రాజధాని అయిన మన వరంగల్ అందుకు అనుగుణంగా సౌకర్యాలు మెరుగుపరచలేదు. వరంగల్ జనాభా ప్రస్తుతం 12లక్షలు దాటింది. కాబట్టి పెరిగిన నగర జనాభాకు అనుగుణంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజి వ్యవస్థ తప్పనిసరి అవసరం, ఎన్నో ఏళ్లుగా ఈ డిమాండ్ ఉన్నప్పటికి ఇప్పటి వరకు ఒక్క అడుగు ముందుకు పడలేదు. 2014 ఎన్నికల సభలో స్వయంగా నేటి ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడుతూ ఇంత పెద్ద వరంగల్‌కు అండర్ గ్రౌండ్ డ్రైనేజ లేకపోవడం ఎంటి మేం అధికారంలోకి వస్తే తక్షణమే అండర్ గ్రౌండ్ డ్రైనేజిని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని, అలాగే వరంగల్‌ను డల్లాస్గా మారుస్తున్నామన్నారు. కానీ ఇప్పటి వరకు ఆ దిశగా ఒక్క అడుగు పడలేదన్నారు. జూలై ఆగస్టు నెలలో కురిసే భారీ వర్షాలకు నగర పరిస్థితి ఏంటి కాబట్టి బాధ్యగ గల స్థానిక ఎమ్మెల్యేగా ప్రభుత్వ చీఫ్‌విప్‌గా తక్షణమే ఈ అండర్ గ్రౌండ్ డ్రైనేజిపై రాష్ట్ర ప్రభుత్వంచే స్పష్టమైన హామీతోపాటు, జీవో తెచ్చి వరంగల్ ప్రజలకు భరోసా కల్పించాలన్నారు.

## కేయూ సెమిస్టర్ పరీక్షలలో 22మంది డిబార్

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 26 ప్రభాతవార్త :
కేయూ డిగ్రీ సెమిస్టర్ పరీక్షల్లో విశ్వవిద్యాలయ పరిధిలో 22మంది డిబార్ చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డా.ఎ.నరేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. వీరిలో ఖమ్మం వికాస్ డిగ్రీ పరీక్షా కేంద్రంనుంచి ఇద్దరు, కవితా డిగ్రీ కాలేజీ నుంచి ఒకరు, బోత్ వాగ్దేవి డిగ్రీ కాలేజీ నుంచి పదిమంది, ఇన్ఫోడ్ సాయి సమత డిగ్రీ కాలేజీ నుంచి ఏడుగురు, భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కాలేజీ నుంచి ఒకరు, మణుగూరు శ్రీవిద్యా డిగ్రీ కాలేజీ నుంచి ఒకరు ఉన్నట్లు తెలిపారు.

# అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బాలబాలికలకు అవగాహన

**నర్సంపేట, జూన్ 26, ప్రభాతవార్త**

నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్(బొందబడి)లో స్వయంకృషి సోషల్ వర్క్ ఆర్గనైజషన్ ఆధ్వర్యంలో ఎఫ్ఎంఎం సంస్థ,చైల్డ్ లైన్-1098 సంస్థల సహకారంతో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం-జూన్,26 సందర్భంగా బాలబాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.రమేష్ బాబు అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌గా పాల్గొన్న స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్ బాలబాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ నేటి యువత మాదక ద్రవ్యాలు



(డ్రగ్స్), మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.మాదక ద్రవ్యాల దారి నరకానికి రహదారి అని,మాదక ద్రవ్యాలు వద్దు ఆరోగ్య జీవితం ముద్దు అని తెలిపారు.అలాగే అక్రమ రవాణా పై అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా ఆడపిల్లలు అపరిచిత వ్యక్తుల ఆకర్షనీయమైన మాయ మాటలకు,వారు చూపించే ప్రలోభాలకు గురి కాకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. మహిళలు, బాలికలే ఎక్కువగా అక్రమ రవాణాకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎవరైన అపరిచిత వ్యక్తుల పట్ల ఏ మాత్రం అనుమానం వచ్చినా వెంటనే పోలీస్-100 మరియు చైల్డ్ లైన్-1098 హెల్ప్ లైన్ నంబర్స్‌కి కాల్ చేసి సహాయం తీసుకొని రక్షణ పొందవచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం. జి.రమేష్ బాబు, స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్, ఉపాధ్యాయ సిబ్బంది రమాదేవి, సునీత, సుజాత, ఉమాదేవి, శ్రీలత, కూచన శ్రీనివాస్ రావు, కుమారస్వామి, శ్యామ్ ప్రసాద్, రవీందర్ మరియు బాలబాలికలు పాల్గొన్నారు.




# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**నర్సంపేట, జూన్ 26, ప్రభాతవార్త**

నర్సంపేట పట్టణానికి చెందిన 7వ వార్డుకు చెందిన కీ.శే.పెండెం రాములు మరణించగా మరియు 6వ వార్డుకు చెందిన కీ.శే.ఒరగంటి సమ్మయ్య మరణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి పరామర్శించారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, నర్సంపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, నర్సంపేట పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్, మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, మాజీ ఎంపిటిసి కాటా ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు గందం నరేందర్, ములకల సాంబయ్య, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు జూలపల్లి నాగేశ్వరరావు, నర్సంపేట పట్టణ ఓబీసీ అధ్యక్షుడు చంద్రమౌళి, కంచర్ల వెంకన్న, 5వ వార్డు అధ్యక్షుడు నరసింహా రెడ్డి, 6వ వార్డు అధ్యక్షుడు మునుగొండ రాజేష్, 7వ వార్డు



అధ్యక్షుడు చిగురు కమలాకర్, 8వ వార్డు అధ్యక్షుడు గిరిగాని రమేష్, ములకల మనీష్, నాగరాజు, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పఠన శక్తిని పెంపొందించుకోవాలి



**నల్లబెల్లి, జూన్ 26, ప్రభాతవార్త**

విద్యార్థులు ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులు చెప్పే పాఠాలపై దృష్టి పెట్టి పఠన శక్తిని అనార్గలంగా పెంచుకున్నట్లయితే విద్యాభ్యాసన మెరుగు పడుతుందని మండల విద్యాధికారి చదువుల సత్యనారాయణ పేర్కొన్నారు. మండలంలోని నందిగామ, జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు యాకుబ్‌రెడ్డి అధ్యక్షతన పఠనోత్సవ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న విద్యాధికారి సత్యనారాయణ మాట్లాడుతూ నేటి నుండి ఒకటో తరగతి, పదో తరగతి వరకు పఠనోత్సవ కార్యక్రమాన్ని ఈ పాఠశాలలో ప్రారంభించామని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు తమ పాఠ్యపుస్తకాలను దారాళంగా చదివినప్పుడే మంచి విద్యాభ్యాసన జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలను భలోపేతం చేసేందుకే ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. విజ్ఞానానికి, నిక్షిప్తమైన పుస్తకాలు, పాఠకులు లేక పాఠశాలలు విలవిలలాడి పోతున్నాయని గ్రంథాలయాలు గత వైభవాన్ని క్రమంగా కోల్పోతున్నాయని ఈ పరిస్థితి ఇలానే కొనసాగితే మనం ఉనికిని కోల్పోవాల్సి వస్తుందన్నారు. ప్రతి విద్యార్థి పాఠశాలకు సక్రమంగా వచ్చి ఉత్సవంగా చదివేలా ఉపాధ్యాయులు చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాకమిటి చైర్మన్ శంకర్, నోడల్ అధికారి శ్రీనివాసరావు, ఉపాధ్యాయ సిబ్బంది, సిఆర్‌పిలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలను భలోపేతం చేయాలి

**దుగ్గొండి, జూన్ 26, ప్రభాతవార్త**



ప్రభుత్వ పాఠశాలను భలోఎతం చేసేవిధంగా నిరంతరం కృషి చేయాలని ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ అన్నారు. మండలంలోని దేశాయిపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వరంగల్ అడ్తీవ్యాపా రస్తులు నిట్ తిరుపతిరెడ్డి, ఆత్మకూరు శ్రీనివాస్, శనిగరం సాంబయ్య, రాయపూరి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో విద్యార్థులకు రూపాయలు 60వేల విలువ గల నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సీళ్లు, రబ్బర్స్ ఒకటో తరగతి నుండి 7వ తరగతి వరకు ఉచితంగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులు ఇలాంటి దాతలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే ఉచిత విద్య మధ్యాహ్నభోజనం, రవాణా సౌకర్యం, ఉపకార వేతనం ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాషం పోషాలు, ఎంపిటిసి మోర్తాల రాజు, పాఠశాల చైర్మన్ రాజు, ఉపాధ్యాయులు శ్రీధర్, మురళి, జయరామ్, హనుమంతరెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ యూత్ నూతన కమిటీ ఎన్నిక

**చెన్నారావుపేట, జూన్ 26, ప్రభాతవార్త**

చెన్నారావుపేట గ్రామ రాజీవ్‌నగర్ కాలనీలో సోమవారం ఫ్రెండ్స్ యూత్ నూతన కమిటీని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బారపాక నవీన్, ఉపాధ్యక్షులుగా సాదుశివ, ప్రధాన కార్యదర్శిగా జంగిలి అజయ్, కార్యదర్శులుగా రాజు, ఇల్లందుల రోషన్, కోశాధికారిగా జంగిలి భాస్కర్‌లు ఎన్నికయ్యారు. అలాగే గౌరవ అధ్యక్షులుగా బర్ల దేవదాసు ఎన్నిక కాగా సభ్యులుగా మాంకాలి నర్సయ్య, ఆకులపల్లి అజయ్, సాదు అనిల్, జంగిలి దిలీప్, పందిర్ల ప్రశాంత్, బొమ్మకంటి సాగర్, కొనకటి రాఘవ, పవన్‌లు ఉన్నారు. ఈ ఎన్నిక కార్యక్రమంలో సాదు నర్సింగరావు, నర్మెట్ట యాదగిరి, మందు సాగర్, సింగిరెడ్డి అనిల్, కొనకటి రమేష్, జంగిలి సదయ్య, జంగిలి రాజు, సునీల్, సాదు రాజు తదితరులు ఉన్నారు.

## పార్టీ అభివృద్ధికి కార్యకర్తలు సన్నద్ధం కావాలి



**చెన్నారావుపేట, జూన్ 26, ప్రభాతవార్త**

తెలంగాణ తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం కార్యకర్తలు సన్నద్ధం కావాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు మల్లాడి వీరారెడ్డి అన్నారు. ఈ మేరకు మండల కేంద్రం చెన్నారావుపేటలో సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు కార్యక్రమాలు విజయవంతం చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే కొద్ది రోజుల పాటు మండలంలో సభ్యత్వ నమోదు నిర్వహిస్తామన్నారు. ఇప్పటి వరకు వెయ్యి మంది సభ్యత్వాలను పూర్తి చేశామన్నారు. ఇదే స్పూర్తితో పార్టీ అభివృద్ధికి కృషి చేయలన్నారు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పార్టీని భలోపేతం చేయాలన్నారు. ఇందుకు బూత్ స్థాయిలో సమీక్షా సమావేశాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అల్లాడి వెంకటనారాయణ, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండి.జానీమియా, బీసీ సెల్ అధ్యక్షుడు చింతకింది అజేందర్, చెన్నారావుపేట గ్రామ పార్టీ అధ్యక్షుడు అడుప మహేష్, అమీనాబాద్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కుండెబోయిన బిక్షపతి, కుక్కల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన పెద్ది స్వప్న



**నల్లబెల్లి, జూన్ 26, ప్రభాతవార్త**

మండలంలోని అరువయ్యపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు దుంపల వెంకటరెడ్డి ఆదివారం అనారోగ్యంతో మృతిచెంద డంతో ఆ కుటుంబాన్ని స్థానిక జడ్పిటిసి, జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్‌రెడ్డిలు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ముందుగా ప్రార్ధీవ దేహంపై పూలమాల వేసి గన నివాళి అర్పించారు. అనంతరం శ్రద్ధాంజలి ఘటించి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వీరి వెంట స్థానిక పార్టీ నాయకులు, నెక్కొండ మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గృహాలక్ష్మి పథకం కింద నర్సంపేటకు ఇండ్లు మంజూరు

**నర్సంపేట, జూన్ 26, ప్రభాతవార్త**



గృహాలక్ష్మి పథకం కింద నర్సంపేటకు 5400 ఇండ్లు మంజూరు అయినట్లు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు.ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అభ్యర్థన మేరకు గతంలో మంజూరైన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లతో పాటు గృహాలక్ష్మి పథకం ద్వారా అదనంగా గౌరవ ముఖ్యమంత్రి మంజూరు ఇచ్చినారు.జులై 1వ తేదీ నుండి ఆన్‌లైన్ ప్రక్రియ ప్రారంభం కానున్నది.నియోజకవర్గంలో అర్హత కలిగిన లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**నర్సంపేట, జూన్ 26, ప్రభాతవార్త**

పట్టణంలోని 10వ వార్డులోని శివనగర్‌కు చెందినటువంటి బోయ లచ్చమ్మ అకాల మరణం పొందడంతో కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ పూలమాల వేసి నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారికి ఆర్థిక సాయం 5000 రూపాయాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో వార్డులోని ముఖ్య నాయకులు దొర్నల రవి, నాడెం సాంబయ్య, చల్ల కర్ణాకర్, మామిడాల భిక్షపతి, పస్తం క్రిష్ణ, డ్యాగల స్వామి, బండి రవి, పులిచేరి స్వామి తదితర ప్రజలు అందరూ పాల్గొన్నారు.



# బడికి రాని విద్యార్థులపై ఉపాధ్యాయుల ఫోకస్

**వెంకటాపూర్ లో విద్యార్థులను రెగ్యులర్‌గా పంపించాలని తల్లిదండ్రులను కోరిన ఉపాధ్యాయులు**




**వెంకటాపూర్, జూన్ 26, ప్రభాతవార్త :** ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని ఆదేశం మేరకు ఎంఈఓ శ్రీనివాస్, స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాష్టర్ జనగాం బాబురావు ఆధ్వర్యంలో ఎంపీపీఎస్ వెంకటాపూర్ పాఠశాలకు గైర్హాజరైన విద్యార్థులపై స్కూల్ హెడ్మాష్టర్ పెండ్యాల సలేంద్రం, ఉపాధ్యాయ బృందం ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నారు. పాఠశాలకు హాజరు కాని విద్యార్థుల తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి వారితో మాట్లాడి పాఠశాలకు వచ్చేలా చర్యలు తీసుకుంటున్నారు. జూన్ 1వ తేదీ నుండి ఉపాధ్యాయులు పాఠశాల విధులకు హాజరవుతూ వీఈఆర్ సర్వే అప్‌డేట్ చేయడంతో పాటు ఉపాధ్యాయుల తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాల కల్పన గురించి వివరించారు. ఇదే సమయంలో విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి తమ పిల్లలను పాఠశాలకు పంపించాలని కోరారు. పాఠశాల పున: ప్రారంభం జూన్ 12 కావడంతో ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం చేపట్టి విద్యార్థులను బడిలో చేర్పించేందుకు కృషిచేశారు. ఈ నేపథ్యంలో విద్యా దినోత్సవం సందర్భంగా తల్లిదండ్రులు, స్థానిక ప్రజాప్రతినిధుల సమక్షంలో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థులకు ఉచితంగా 2 జతల యూనిఫాంలు, ఉచిత పాఠ్యపుస్తకాలు అందజేశారు. ప్రస్తుతం ఉపాధ్యాయులు తరగతుల బోధన చేస్తుండగా విద్యార్థులు కొంతమంది బడికి హాజరుకావాడం లేదు. దీనితో ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రుల ఇంటి వద్దకెళ్లి పిల్లలను రెగ్యులర్‌గా పాఠశాలకు పంపించాలని కోరారు. ఈ క్రమంలో ఉపాధ్యాయులు ఓదెల వేణుగోపాల్, నూనె ప్రవీణ, అడిచర్ల రాజయ్య, కొంపల్లి జమున తదితరులు పాల్గొన్నారు.

# పఠనోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం

**గ్రంథాలయం పీరియడ్ నిర్వహించాలి**

**విద్యార్థులకు చదవడం రాయడం రావాలి**

**ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి జి.పాణిని**



**ములుగు, జూన్ 26, ప్రభాతవార్త :** వెంకటాపూర్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని సోమవారం పఠనోత్సవం కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు ఏ విధంగా చదువుతున్నారో ఏమైనా అక్షర దోషాలు ఉన్నాయా ఉంటే ఆ పదాన్ని ఏ విధంగా చదవాలి అనే అంశాల గురించి క్లుప్తంగా సూచనలు చేస్తూ ప్రతి ఒక్క క్లాసులో ప్రతి విద్యార్థినీ విద్యార్థులకు చదవడం నేర్చుకోవాలి-నేర్చుకోవడానికి చదవాలి అనే అంశంపై తెలంగాణ విద్యాశాఖ ఈ బృహత్తరమైన కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను గ్రూపుల వారిగా విభజించుకొని వారి ప్రగతిని సమీక్షిస్తూ, ప్రతి తరగతిలో గ్రంథాలయ పీరియడ్ లను కేటాయించి, గ్రంథాలయంలో పఠనాభివృద్ధిని పెంపొందించేలా కృషి చేయాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు మనకు కేటాయించిన షెడ్యూల్ ప్రకారం జూలై 31 వరకు ప్రతిరోజు పఠనోత్సవ కార్యక్రమం ఉపాధ్యాయులు చేస్తూ విద్యార్థులతో చేపిస్తూ స ్పష్టంగా అక్షర దోషాలు లేకుండా చూస్తూ విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడే విధంగా వారి తయారు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జనగాం బాబురావు, కో ఆర్డినేటర్లు అర్శం రాజు, జి. సాంబయ్య, జిల్లా సైన్స్ అధికారి జయదేవ్, పాఠశాల ఉపాధ్యాయులు ఫిరోజ్, అంబేద్కర్, ఫిజికల్ డైరెక్టర్ చేరాలు, సీఆర్పీ కుమార్ పాడియా విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## గిరిజన ఇసుక సొసైటీలపై విచారణ చేపట్టాలి

**వెంకటాపురం(నూగూరు), జూన్23, ప్రభాతవార్త:** మండల పరిధిలో నిర్వహించే ఇసుక క్వారీలపై విచారణ చేపట్టాలని అదివాసీ సంఘాల ఐఖ్యవేధిక అద్వర్యంలో సోమవారంనాడు తాహశీల్దార్ నాగరాజుకి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఇసుక క్వారీలు గిరిజనుల పేరుతో దోపిడి చేస్తున్నారు అని మైనింగ్, టిఎస్ఎండిసి నిబంధనలు పాటించకుండా రాత్రివేళల్లో యంత్రాల సహాయంతో డంపింగ్ నిర్వహిస్తు సొసైటీల ఉద్దేశ్యంను నీరుకారుస్తూ స్ధానికులకు పనిలేకుండా చేస్తున్నారు అన్నారు. ఇంత జరుగుతున్న స్ధానిక అధికారులు, టిఎస్ఎండిసి అధికారులు నీమ్మకునిరెత్తినట్లు వ్యవరిస్తున్నారు అని ఇక్కడ క్వారీలపైఉన్నాతాధికారులు రైజింగ్ కాట్రాక్టర్లకు పరోక్షంగా సహకరిస్తున్నారు అని అరోపించారు క్వారీల్లో జరిగే అక్రమాలు అడ్డుకోవాలి అని ఆ వినతిపత్రంలో కోరారు అదివాసీ సంఘాల నాయకులు పూనెం రామ్‌చంద్రు, కుచ్చంటి చిరంజీవి, పర్శిక సతీష్, కుంజ మహేష్, మునేశ్వరావు పాల్గోన్నారు.



## కలెక్టరేట్‌ను ముట్టడించిన ఎస్ఎఫ్ఐ

**విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి**

**ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి**




**ములుగు, జూన్ 26, ప్రభాతవార్త :** విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా చేయడం జరిగింది. ధర్నా అనంతరం ప్రజావాణిలో వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న పాఠ్య పుస్తకాలను తక్షణమే పంపిణీ చేయాలని విద్యార్థులకు రెండు జతల యూనిఫాం విద్యార్థులకు రెండు జతల యూనిపాం అందించాలని ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు బర్తీ చేయాలని, మధ్యాహ్న భోజనానికి అధిక నిధులు కేటాయించాలని అన్ని బడులను మన ఊరు మన బడి ప్రోగ్రాంలో అభివృద్ధి పనులు చేపట్టాలని ఆయన తెలిపారు. జిల్లా కేంద్రంలో ఎస్సీ ఎస్ఎంఎస్ హాస్టల్ ఏర్పాటు చేయాలని, త్రాగునీరు, బాత్రుముల సమస్యలను పరిష్కరించాలని ధర్నా చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఇప్పటికైనా సమస్యలను పరిష్కరించకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుగులోతు రమేష్, సాదు రాకేశ్, లక్ష్మణ్, పవన్, శివ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## ములుగు, వెంకటాపూర్‌లలో పాయం పర్యటన

**బిఆర్ఎస్ నాయకులను కలుస్తున్న పాయం**

**ములుగు టికెట్ వచ్చేందుకు సహకరించాలి**



**ములుగు, జూన్ 26, ప్రభాతవార్త :** తాడ్వాయి మండలానికి చెందిన పీఆర్టీయుటిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పాయం మానేశ్వర్ రావు ములుగు, వెంకటాపూర్ మండలాల్లో బిఆర్ఎస్ నాయకులను సోమవారం మర్యాదపూర్వకంగా కలుస్తున్నారు. ములుగు మండలంలోని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాదం ప్రవీణ్‌ను, జాకారం సర్పంచ్ రమేశ్‌ను, అబ్బాపూర్ అధ్యక్షుడు రాజయ్య, వెంకటాపూర్ మండల పార్టీ అధ్యక్షులు లింగాల రమణ రెడ్డి, ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు రామిండ్ల రాజేందర్‌లతో పాటు పలువురిని కలిసి మద్దతు కోరుతున్నారు. ఈ సందర్భంగా మానేశ్వర్ రావు మాట్లాడుతూ గతంలో ములుగు ఎమ్మెల్యే టికెట్ ఆశించానని అప్పటి పరిస్థితిని పట్టి టికెట్ ఇవ్వలేదని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నుండి టికెట్ ఆశిస్తున్నానని, మీరంతా తనకు సహకరించాలని మానేశ్వర్ రావు కోరారు.

## నిరుపేదల అభివృద్ధే బిజెపి లక్ష్యం

**మండల అధ్యక్షులు భూక్య జవహర్ లాల్**



**వెంకటాపూర్, జూన్ 26, ప్రభాతవార్త :** నిరుపేదల అభివృద్ధే బిజెపి లక్ష్యమని బిజెపి వెంకటాపూర్ మండల అధ్యక్షులు భూక్య జవహర్ లాల్ అన్నారు. మహాజన్ సంపర్క్ అభియాన్ లో భాగంగా సోమవారం మండలంలోని అడవి రంగాపూర్, కేశవాపూర్, తదితర గ్రామాలలో ఇంటింటికి బిజెపి కార్యక్రమం నిర్వహించగా బిజెపి రాష్ట్ర నాయకురాలు అజ్మీర కృష్ణవేణి నాయక్, జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా జవహర్ లాల్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ 9 ఏళ్ల పాలనలో చేసిన అభివృద్ధి పథకాలను ఆయన వివరించారు. రాష్ట్రంలో కేసిఆర్ నియంతృత్వ పాలనకు త్వరలో ప్రజలు చరమగీతం పాడుతారని అన్నారు. దేశప్రధానిగా నరేంద్రమోడీ ప్రపంచ దేశాలకు ఆదర్శప్రాయుడవుతున్నాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షుడు పైడాకుల మల్లేశ్, పచ్చిమట్ల తిరుపతి, కిసాన్ మోర్చ మండల అధ్యక్షులు పెరుక ధర్మయ్య, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు మేకల రమేష్, సోషల్ మీడియా కో కన్వీనర్ ఫణీశ్వర్ రెడ్డి, నాయకులు చిటికినేని కృష్ణ, గంగుల రాజు, దేవేందర్, శ్రీధర్, సాంబయ్య, బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

# నయా దందా

**వెంకటాపురం(నూగూరు),ప్రభాతవార్త:**
గుడుంబా తయారుదారులను లక్ష్యంగా చేసుకోని కిరాణా వ్యాపారులు వెంకటాపురం,వాజేడు మండలాల్లో గుట్టుగా బెల్లం,పటిక అమ్మకాలు చేస్తు నయాదందాకు తేరలేపారు చత్తీస్‌గడ్ రాష్ట్రం నుండి పెద్దమెత్తంలో వాహనాల్లో తెచ్చి ఇక్కడ అమ్మకాలు చేస్తు అక్రమసంపాదనే ధ్యేయంగా పని చేస్తున్నారు ఈరెండు మండలాల్లో గుండుబా తయారీదారులు గత రెండు సంవత్సరాల నుండి అధికంగా పెరగడం వారి స్దావారాలపై దాడులు అడఫాదడఫా జరగడం ఈఅక్రమ వ్యాపారం చేసేవారికి కల్పతరువుగా మారింది అనే చెప్పాలి.ఇక్కడ ఈరకమైన వ్యాపారం కోనసాగించే వ్యాపారులే గుడుంబా తయారీదారులను వండే విధంగా ప్రోత్సహించి మరి వీరి దందాను మూడు పువ్వులు ఆరుకాయలుగా కోనసాగేలా చూసుకుంటున్నారు.

**వ్యాపారులే నేరుగా చేరవేస్తున్నారు:**
ఇక్కడ బెల్లం,పటిక వ్యాపారం చేసే కిరాణావ్యాపారులే నేరుగా వారు ఏర్పాటు చేసుకున్న వాహనాల్లో గుట్టుగా గుడుంబా తమారీదారులకు చేరవేస్తు వారికి సరుకు చేరిన తరువాత వారి వద్ద నుండి వారం వారం పేమెంట్ పద్దతిలో నగదును తీసుకుంటూ గుడుంబా తయారీదారులకు వెన్నుదన్నుగా ఉంటూ గుండంబా నియంత్రించాలనే అధికారుల



లక్ష్యానికి గండికోడుతున్నారు.మండలకేంద్రం దగ్గరలోని వాడగూడెం నుండి మొదలు ఎధిర వరకు ఉన్న గుడుంబా తయారీదారుల లిస్ట్ తయారుచేసుకోని మరి వారికి డోర్ డిలీవరి చేస్తు సోమ్మ చేసుకుంటున్నారు.

**వీపరీతంగా పెరిగిన తయారీదారులు:**
మండలంలో గతంలో కంటే గుడుంబా తయారీదారులు సంఖ్య వీపరీతంగా పెరిగింది గ్రామాల్లో దీనినినే ప్రదాన అదాయవనరుగా మార్చుకోని జీవనం పాగించే కుటుంబాలు,యవత సైతం పెరిగాయి అడఫాదడఫా అబ్కారీశాఖ ,పోలీస్‌శాఖ దాడుల్లో పట్టుబబడి పెట్టినపెట్టుబడి సష్టపోయిన వారికి కూడా మళ్ళీ అదే జీవనంగా కోనసాగేందుకు ఇక్కడ ఈఅక్రమ వ్యాపారం వ్యాపారులు పెట్టుబడి పెట్టిమరి వారి దందాను కోనసాగిస్తున్నారు.ఇక్కడ చేపట్టే నియంత్రణ చర్యలపై సామాన్యులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు ఈరెండు మండలాల్లో ఇంతగా గుడుంబా తయారీదారులు పెరగడానికి ఇక్కడ కిరాణావ్యాపారులు వారికి ముడిసరుకు చేరావేసేలా చూడడం అనేది కాదనలేని సత్యం వారి బెల్లం,పటిక అమ్మకాల స్వాలాభం కోసం

## జోరుగా నల్లబెల్లం,పటిక అమ్మకాలు
## చత్తీస్‌గడ్ నుండి నేరుగా రవాణా
## గుడుంబా తయారుదారులకు చేరవేత
## దందాలో కిరాణావ్యాపారులే కీలకం
## నిఘా,నియంత్రణ కరువు

చాలా గిరిజన గ్రామాలను గుడుంబా తయారీకేంద్రాలుగా మార్చేస్తున్నారు ఇక్కడ అటువంటి వ్యాపారం నిర్వహించే వారికి అడ్డుకట్ట వేయకపోవడం వారిపై ఎటువంటి చర్యలు లేకపోవడంతో వారు దీనినినే ఆదాయవనరుగా మార్చుకోని వ్యాపారం సాగిస్తున్నారు.

**అమ్మకందారులను అడ్డుకుంటేనే:**
ఈరెండు మండలాల్లో జోరుగా తయారుదారులకు ముడిసరుకును సరఫరా చేసేవారి పట్ల నిఘా ఉంచి మరి వారి అగడాలకు అడ్డుకట్ట వేస్తే తప్పా గుడుంబా తయారీదారులను నియంత్రించలేరు అనేది వాస్తవం ఇక్కడ,బోలెరో,డిసియం వాహనాలు ఉన్నావారే కిరాణావ్యాపారులకు సహకరిస్తు రాత్రివేళల్లో బెల్లం,పటిక తరలింపులో కీలక భూమిక పోషిస్తున్నారు .దీనిపై పోలీస్‌శాఖ పూర్తిస్దాయిలో దృష్టిసారించి గుడుంబా తయారీదారులకు ముడిసరుకు అందకుండా చేయండంతోపాటు ఇంకా చాలా కుటుంబాలు ఆఊభిలోకి రాకుండా చూసి ఇటువంటి అక్రమవ్యాపారం నిర్వహించే అక్రమార్కులకు చెక్ పెట్టాలని సామాన్యులు కోరుకుంటున్నారు.

# వరంగల్ తూర్పులో ఊపందుకున్న మహాజన్ సంపర్క్ అభియాన్

## ఇంటింటికి కరపత్రాలు స్టిక్కర్లతో బిజిపి ప్రచారం
## దేశ ప్రధాని నరేంద్రమోడీ పాలనను ఆశీర్వదించండి
## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు





**వరంగల్ జూన్26 ప్రభాతవార్త:**
మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వరంల్ తూర్పు నియోజవర్గంలోని34వ డివిజన్ అధ్యక్షులు జిల్లా ప్రచార కార్యదర్శి భైరి శ్యాం సుందర్ ఆద్వర్యంలో 156 బూత్‌లో, 42వ డివిజన్ అధ్యక్షులు రామోజు మోహనాచారి ఆద్వర్యంలో 186, 187 బూత్‌లో ఇంటింటికి బిజెపి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు పాల్గొని తొమ్మిది సంవత్సరాల నరేంద్ర మోడీ పరిపాలనలో బిజెపి చేపడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నో దేశానికి రాష్ట్రాలకు అభివృద్ధి చెందే సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని ప్రతి కుటుంబానికి పేదలకు అన్ని వర్గాలకు ఏదోఒక రకంగా లబ్ధి చేకూరుతుందని తెలిపారు. బిజెపికి సంభందించిన కర పత్రాలు గోడ ప్రతులను అంటిస్తూ నరేంద్రమోడీ పాలనకు మద్దతుగా ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ 9090902024 నంబర్‌కు మిస్‌కాల్ ఇప్పించి కేంద్రం పథకలపై అవగాహన కల్పించారు. బిజెపి బలోపేతానికి ప్రతి ఒక్కరూ కార్యోన్ముకులై పని చేయాలని అప్పుడే అధికార పార్టీ అరాచకాలను అడ్డుకోవచ్చుని అన్నారు. బిఆర్‌ఎస్ నాయకుల కబ్జాలు అరాచకాలు అవినీతి ప్రజల్లోకి తీసుకుపోవాలని బిజెపి పాలనలో ప్రపంచ దేశాలు ఎలా గౌరవ స్థానం కల్పిస్తున్నాయో ప్రతి ఒక్కరికి వివిరించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాక్షులు ఎరుకల రఘునారెడ్డి, ఐటి సోషల్ మీడియా కన్వీనర్ ఆడెపు వెంకటేశ్, భైరి మురళీ కృష్ణ, ఓం ప్రకాశ్ కొలారియా, నిరంజన్, శ్రీనివాస్, ఉషారాణి, బోయిన రాజు, దిలీఫ్, దూడె పరమేశ్, అవునూరి వంశీ, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలకు గురికావద్దు

## వంగర ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు

**భీమదేవరపల్లి జూన్26 ప్రభాతవార్త:**
మండల యువతి యువకులు డ్రగ్స్ మత్తు మాదక ద్రవ్యాలకు గురికావద్దని వంగర ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. సోమవారం అంతర్జాతీయ మాదక ద్రవ్యం దినోత్సవం సంధర్బంగా పివి మొమోరియల్ భాలికల గురుకుల పాఠశాలలో ప్రన్సిపాల్ అధ్యక్షతన నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిదిగా వంగర ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సంధర్బంగా ఎస్సై మాట్లాడుతూ యువత మత్తుకు మాదక ద్రవ్యాలకు సైబర్ నేరాలు, విద్యార్థుపై జరుగుతున్న అఘాయిత్యాలను ఈవ్‌టీజింగ్ ర్యాగింగ్ పై అవగాహన పెంచుకోవాలని అన్నారు. అమ్మాయిలు ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రామ్ లాంటి సోషల్ మీడియాలో వ్యక్తిగత షోటోలు, వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని అన్నారు. విద్యార్ధులు ఎవరి నుండైన ఇబ్బందులకు



గురైనప్పుడు, ఎవరైనా అనుచితంగా, అసభ్యంగా ప్రవర్తించినట్లైతే ధైర్యంగా స్నేహితులతో తల్లిదండ్రులతో పంచుకోవాలని అన్నారు. చదువుపైనే దృష్టి కేంద్రీకరించాలని అప్పుడే జీవితంలో ఉన్నత శిఖరాలు అదిరోహించ వచ్చుని ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చుని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, అద్యాపక బృంధం విధ్యార్థినిలు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలి



**దుగ్గొండి, జూన్ 26, ప్రభాతవార్త**
గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకుంటే జన్మించే పాపలు ఆరోగ్యవంతంగా జన్మిస్తారని డాక్టర్ కిరణ్‌రాజ్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణీ స్త్రీలకు పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా ఉండాలని దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ వర్షాకాలంలో గ్రామాల్లో ప్రజలకు సీజనల్ వ్యాదులపై అవగాహన కల్పించాలన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పులు అయితే ఉచిత వైద్యం, రవాణా సౌకర్యం, మందులు, పారితోషికం ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఈవో సాంబయ్య, స్టాఫ్ నర్సు సబిత, నరేష్, హెల్త్ అసిస్టెంట్ రహెమాన్, సాయికృష్ణ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ న్యాక్ గ్రేడింగ్‌కు అందరు సహకరించాలి

**ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 26 ప్రభాతవార్త :**
దేశంలోనే మొట్టమొదటి దూరవిద్యాకేంద్రం అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ న్యాక్ బృందం వచ్చే నెలలో రాబోతున్నది, దానికి అందరూ సహకరించాలని బీఆర్ అంబేద్కర్ ఎస్ఎస్ బీ డీన్ ఆచార్య బానోతు లాల్, ఆచార్య మధుసూదన్‌రెడ్డి, సీక్వ డైరెక్టర్లు కోరారు. సోమవారం హన్మకొండలోని ఆర్సీసీ స్టడీ సెంటర్‌లో కౌన్సిలర్లతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. న్యాక్ బృందం హైదరాబాద్‌లోని యూనివర్శిటీతోపాటు హన్మకొండ రీజనల్ సెంటర్‌ను సందర్శిస్తారని, యూనివర్శిటీకి న్యాక్‌గ్రేడింగ్ వస్తే దేశ విదేశాలలో యూనివర్శిటీ సర్టిఫికెట్లు విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలో బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీలో వరంగల్‌జిల్లా మొదటిస్థానంలో ఉందన్నారు. నల్గొండ, మహబూబ్‌నగర్, ఖమ్మంజిల్లాలు పర్యటించామన్నారు. సమిష్టి కృషితో న్యాక్ గ్రేడ్ సాధించాలని,న్యాక్ బృందం పర్యటన నేపథ్యంలో వరంగల్ రీజినల్ సెంటర్ అభివృద్ధికి యూనివర్శిటీ వీసీ కొంత మొత్తంలో డబ్బు మంజూరు చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ అధికారులు డా.సమ్మయ్య, డిప్యూటీ డైరెక్టర్ యూనివర్శిటీ ఇంజనీర్ లక్ష్మీప్రసాద్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య, వరంగల్ రీజియన్ సమన్వయకర్త డా.ఏ.రాజు, కౌన్సిలర్లు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యుద్ఘాతంతో దుక్కిటెద్దు మృతి

**నల్లబెల్లి, జూన్ 26, ప్రభాతవార్త**
ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతంతో దుక్కిటెద్దు మృతిచెందిన సంఘటన మండలంలోని అర్షనపల్లి శివారు బోలోనిపల్లి గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. బాదిత రైతు కథనం ప్రకారం గ్రామానికి చెందిన పోలుదాసరి భద్రయ్య దుక్కిటెద్దు ఇటీవల వారం రోజుల క్రితం గాలివానకు విద్యుత్ వైరు తెగిపడటంతో సంబందిత రైతులు విద్యుత్ అధికారులకు తెలిపినప్పటికి పట్టించుకోక పోవడంతో విద్యుత్ శాఖ నిర్లక్ష్యంతో ప్రమాదవశాత్తు తన దుక్కిటెద్దు నేడు విద్యుద్ఘాతంతో మృతిచెందిందని బాదిత రైతు కన్నీటి పర్యాంతమయ్యారు. మృతిచెందిన ఎద్దు విలువ 80వేల రూపాయలు ఉంటుందని సంబందిత అధికారుల నిర్లక్ష్యంతో తన ఎద్దు మృతిచెందిందని తనకు న్యాయం చేయాలని బాదిత రైతు ప్రభుత్వాన్ని కోరారు.



# గ్రీవెన్స్ ఫిర్యాదుల పరిష్కరంలో నిర్లక్ష్యం తగదు

## బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా

## సానిటేషన్,ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగాల పనితీరుపై అసహనం

**ప్రభాతవార్త-పోచమ్మమైదాన్:**
బల్దియా ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహిస్తుతున్న ప్రజావాణిలో ప్రజల నుండి అందుకుంటున్న ఫిర్యాదులు పరిష్కరించడంలో బలిందయా అధికారుల నిర్లక్ష్యం పై కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. సోమవారం ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమంలో భాగంగా బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ రివ్యూ కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని సమీక్షించారు. ఈ సందర్భంగా పెండింగ్ దరఖాస్తుల పరిష్కరంలో పురోగతి ఉండాలని, దరఖాస్తుల పెండింగ్ పై మానిటరింగ్ అవసరమని, ముఖ్యమైన అంశాల విషయంలో సొంత నిర్ణయాలు తీసుకోకుండా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని, సానిటరీ ఇన్స్పెక్టర్లు జవాన్లు సమన్వయంతో పని చేయాలని గార్బేజ్ వర్నరబుల్ పాయింట్స్‌పై శానిటరీ ఇన్స్పెక్టర్‌లు దృష్టి సాధించాలని, సానిటరీ సిబ్బంది అవినీతికి పాల్పిడితే సహించేది లేదని, కొంతమంది జవాన్ల పనివిధానం సరిగాలేదని, వైఖరి మార్చుకోవాలని, పనిలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని, వర్షాకాలం నేపథ్యంలో అప్రమత్తత అవసరం అని, మాన్ సూన్ సన్నద్ధత నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలను గుర్తించి నీరు నిల్వకుండా చూడాలని, శానిటేషన్ నిర్వహణకు ఏజేన్సీలకు పనులు అప్పగించిన తరుణంలో అట్టి పనులపై అధికారుల పర్యవేక్షణ ఉండాలన్నారు. పట్టణ ప్రణాళిక విభాగం సంబంధ అంశాలపై సమీక్షిస్తూ పరోక్షంగా చైన్ మెన్‌ల వైఖరి మారాలని సున్నితంగా హెచ్చరిస్తూనే, నగరంలో అక్రమ వెంచర్లు, అక్రమ నిర్మాణాలు, రోడ్ల నిర్మాణం, వంటి విషయాలు వారికి తెలుసునని కానీ పై స్థాయి అధికారుల వరకు చేరకుండా నియంత్రిస్తూన్నారని, క్షేత్రస్థాయిలో సమస్యలను దాచడం వల్ల జీడబ్ల్యూఎంసికి చెడ్డపేరు వస్తుందని, అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించాలని ఎవరైనా ఒత్తిడి చేస్తే తమ దృష్టికి తీసుకువస్తే నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టడం జరుగుతుందని కమీషనర్ అన్నారు. ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి వివిధ అభివృద్ధి పనుల నిర్మాణాలను జియో ట్యాగ్ చేయాలని, రోడ్డు నిర్మాణాలు చేపట్టే క్రమంలో ప్రాధాన్యత క్రమంలో ఎక్కువ మంది ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని నిర్మాణ పనులు చేపట్టాలని ముఖ్యంగా టౌన్ ప్లానింగ్ ఇంజనీరింగ్ రెండు విభాగాలు సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉంటుందని అన్నారు. క్వాలిటీ కంట్రోల్(క్యూసీ)లో నమోదు చేసిన సమాచారం ఎంబిలలో కూడా నమోదు చేయాలని, నాణ్యత, అంచనాలు సంబంధిత సమాచారం పక్కగా ఉండాలని అన్నారు. అంతేకాకుండా ప్రజావాణిలో అందజేసిన సమస్యలను వెంటనే పరిష్కరిస్తే ఫిర్యాదుదారులు గ్రీవెన్స్‌కు వచ్చే అవకాశం ఉండదని ఫిర్యాదు ప్రకారం అవుతుందో కాదో అనే విషయాన్ని అధికారులు తెలియజేస్తే ఫిర్యాదు దారునికి స్పష్టత వస్తుందని, ప్రస్తుత ఫిర్యాదులను వేగంగా పరిష్కరిస్తూ గత సమస్యల ఫిర్యాదులపైన దృష్టి సారించాలని, స్వీకరించిన పిర్యాదులలో అధిక ప్రాధాన్యం ఉన్న సమస్యలను ముందుగా గుర్తించి పరిష్కరించాలని కమీషనర్ పేర్కొన్నారు. ఇటీవల కాలంలో 866 ఫిర్యాదులు స్వీకరించగా, 497 ఫిర్యాదులు పరిష్కరించడం జరిగిందని, 370 ఫిర్యాదులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ప్రజావాణి సంబంధ ఫిర్యాదు పరిష్కారంలో వేగవంతమైన పరిష్కారానాకి చొరవ చూపిన సానిటరీ ఇన్స్పెక్టర్ కరుణాకర్, ఎలక్ట్రీకల్ ఏ.ఈ నాగులు, సరితను కమీషన్ ఈ సందర్భంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ రవీందర్‌యాదవ్, ఇంచార్జి అదనపు కమీషనర్ అనిసూర్, రషీద్, ఎన్‌ఈలు ప్రవీణ్‌చంద్ర, కృష్ణాఆవు, సిఎంహెచ్‌వో డా.రాజేష్, సిహెచ్ ఓ శ్రీనివాసరావు, సిటీ ప్లానర్ వెంకన్న, బయాలజిస్టు మాధవరెడ్డి, డీఎఫ్‌వో శంకర్‌లింగం, డిప్యూటీ కమీషనర్ జోనా తదితరులు పాల్గొన్నారు.





# హిందూస్మశాన వాటికను పట్టించుకోరా

## స్నానపు గదులు కనీస సౌకర్యాలు ఎక్కడా

## హస్తికలు, కాపరి ఎక్కడ తల దాచుకోవాలి

## బిజెపి జిల్లా నాయకులు చిలువేరు రాజేందర్



**వరంగల్ జూన్26 ప్రభాతవార్త:**
వైకుంఠ ధామాలకు వందల కోట్లు ఖర్చు చేశాం అని గొప్పలు చెప్పుకునే అధికార పార్టీ నాయకులు వరంగల్ తూర్పు 33వ డివిజన్ సాకరాసి కుంటలో గల హిందూస్మశాన వాటికలో ఏం అభివృద్ధి చేశారో అండర్ రైల్వేగేట్ ప్రజలకు సమాధానం చెప్పాలని బిజెపి వరంగల్ జిల్లా సీనియర్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సంధర్భం ఆయన మాట్లాడుతూ అండర్ రైల్వేగేట్ పెరుక వాడలోని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే ప్రాతినిధ్యం వహిస్తున్న 33వ డివిజన్‌లోని హిందూ స్మశానవాటికలో సమస్యలు తాండవం చేస్తున్నాయని అన్నారు. సమారు 5,6 డివిజన్ల హిందూ ప్రజలకు అందుబాటులో ఉండే స్మశానవాటికకు స్థానికులు దహన కార్యక్రమాల కోసం వస్తే కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.



**స్నానపు గదులు ఉక్కడా:**
ఎండాకలం వానాకాలం ఏకాలం అయినా మృతుల కుటుంబాలకు తల దాచుకోడానికి నిలువ నీడ లేదని మహిళలు బహిరంగంగా నల్లాల కింద స్నానాలు చేయాల్సి వస్తుందని అన్నారు. పిట్టకోసం చెట్లకింద వంట చేసుకుంటున్నారని వర్షం గాలి దుమారంతో పాటు కుక్కల బెడద ఎదురు కుంటున్నారని అన్నారు. దినాల ఖర్మలు సైతం చెట్ల కిందనే నిర్వహించు కుంటున్నారని హందువులపై చిన్న చూపు స్పష్టంగా గోచరిస్తుందని అన్నారు. హస్తికలు సైతం బాదితులు ఎక్కడ భద్రపరుచుకోవాలో అర్థంకాక ఒకరి స్మశాన గోరీని రూమ్ లాగా ఉపయోగించు కుంటున్నారని అన్నారు. గొప్పలు చెప్పుకునే స్థానిక ఎమ్మెల్యే కార్పోరేటర్లు తక్షణమే స్మశాన వాటికను సంధర్శించి భాదితులకు కనీస సౌకర్యాలు కల్పించారో చెప్పాలని ప్రశ్నించారు. లేని లేని పక్షంలో స్థానిక ప్రజలతో కలిసి నిరసనలు ధర్నాలు తిరుగుబాటు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేశెట్టి భాస్కర్, వనం కార్తీక్, దుస్స శివ, వలస అమర్, వలపదాసు అనిల్, సామల అవినాశ్, పార్వతి రాజు పాల్గొన్నారు.




# ప్రతి విధ్యార్థి ధారాలంగా చదవడం చూడాలి

## మండల విధ్యాధికారి ఈసారి రవిందర్



**ఎల్కతుర్తి జూన్26 ప్రభాతవార్త:**
మండలంలోని దామెర గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో సోమవారం నిర్వహించిన పఠనోత్సవంలో మండల విధ్యాదికారి ఈసారి రవిందర్ ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు రోజుల పాటు జరిగే పఠనోత్సవం విధ్యార్థులకు ఎంతగానో ఉపయోగ పడుతుందని ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదివే విధ్యార్థులు ధారాలంగా చదవడం అలవాటు చేసుకోవలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి ఎల్.మనోహర్ నాయక్, ప్రధానోపాధ్యాయులు సాంబ శివారెడ్డి, రామాంజనేయులు, బొల్లం సాల్మాన్, సిఆర్పి రవికుమార్, పాఠశాల చైర్మన్ సాతూరి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ తూర్పు టిడిపి ఇంచార్జిగా అవకాశం కల్పించండి

## రాష్ట్ర మాజీ టిడిపి కార్యదర్శి చిలువేరు రవిందర్



**వరంగల్ జూన్26 ప్రభాతవార్త:**
వరంగల్ తూర్పు టిడిపి ఇంచార్జిగా అవకాశం కల్పించాలని రాష్ట్ర మాజీ టిడిపి కార్యదర్శి చిలువేరు రవిందర్ సోమవారం హైద్రాబాద్ టిడిపి భవన్‌లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్‌ను టిడిపి సీనియర్ నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపిలో ఓటు హక్కు వచ్చినప్పటినుండే కాకుండా అంతకు ముందు నుండే ఎన్‌టిఆర్ అభిమానిగా పని చేవానని ఎన్నో ఒడిదుడుకులను ఎదురుకుని టిడిపి అభివృద్ధికి ఇప్పటికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నానని అన్నారు. ఇంచార్జికి తాను అర్హుడనని అవకాశం కల్పిస్తే పార్టీ అభ్యున్నతికి పాటుపడుతానని రాష్ట్ర స్థాయిలో తాను ముఖ్య నాయకులకు సుపరిచితున్నే అని అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు తన విన్నపాన్ని రాష్ట్ర కమిటీతో చర్చించి తప్పకుండా అవకాశం కల్పిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యాక్షులు నాగవెల్లి సరేశ్, వరంగల్ పార్లమెంట్ ఉపాధ్యాక్షులు జివిల్ శ్రీధర్, టిడిపి సీనియర్ నాయకులు 25వ డివిజన్ అధ్యక్షులు సిరబోయిన రాజు, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ పిట్ట సత్యనారాయణ పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థులకు పెన్నులు, నోట్ పుస్తకాలు పంపిణీ

**వాజేడు ప్రభాతవార్త:**
మండలంలోని మురుమూరు గ్రామపంచాయతీ పరిధిలో గల మొట్లగూడెం గ్రామంలో గిరిజన విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు, పలకలు, వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ సంస్థ భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కుమ్మరి రాంబాబు మాట్లాడుతూ.. వెల్ విజన్ గ్రూఫ్ ఆఫ్ కంపెనీస్ అధినేత అయిన కందుల శ్రీనివాసరావు ఆదేశాల మేరకు భారత రిజర్వేషన్‌ల పితామహుడు సామాజిక ప్రజాస్వామ్య మూలస్థంభం చత్రపతిఇ సాహు మహారాజ్ 149వ జయంతిని పురస్కరించుకొని ఈ కార్యక్రమును నిర్వహించామని తెలిపారు. మానవ అభివృద్ధికి విద్య అభ్యాసం అతి ముఖ్యమైనది కావున వెల్ విజన్ సేవ ఫౌండేషన్ విద్యార్థులకు ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రికొత్తగూడెం జిల్లా కోఆర్డినేటర్ జనగం కేశవరావు, సేవా సంస్థ సభ్యులు ప్రేమకుమారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్ భూపతి, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# తనకు తన కుటుంబానికి ప్రాణహాని ఉంది..!

## -డీసీపీకి ఫిర్యాదుచేసిన రిటైర్డ్ ఎంపీడీవో కుమారుడు నల్ల అశోక్‌కుమార్



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
తనకు, తన కుటుంబానికి ప్రాణహాని ఉందని హత్యకు గురైన రిటైర్డ్ ఎంపీడీవో రామకృష్ణయ్య కుమారుడు నల్ల అశోక్‌కుమార్ డీసీపీ సీతారాంను కలిసి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సోమవారం నల్ల అశోక్‌కుమార్ డీసీపీ కార్యాలయంలో డీసీపీ సీతారాంను కలిసి తనకు, తన కుటుంబానికి ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, గుజ్జ సంపత్‌రెడ్డి, గంగం సతీష్‌రెడ్డి, గిరబోయిన అంజయ్య, గిరబోయిన సాత్విక్, గిరబోయిన పర్శరాముకు, గట్టు మల్లేశం నుంచి ప్రాణహాని ఉందని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అనంతరం అశోక్‌కుమార్ ఆర్ అండ్ బి గెస్ట్‌హౌస్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మా నాన్న హత్యకేసులో టాస్క్‌ఫోర్స్ వారితోనే కేసులో కదలిక కనబడిందన్నారు. రెండవ పిటిషన్‌లో మరికొంతమందిని చేర్చి డీసీపికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా ఎస్ఐ నవీన్, సీఐ నాగబాబు, ఏసీపీ దేవేందర్‌రెడ్డిలపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కాగా, విచారణలో పలు అమానులు ఉన్నాయని తెలిపారు. ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, ఆయన బావమరిది సంపత్‌రెడ్డి, గంగం సతీష్‌రెడ్డిలపై ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు విచారణకు పిలవలేదన్నారు. లోకల్ పోలీస్‌స్టేషన్ హత్యలకు నిలయంగా మారిందని ఆరోపించారు. నెలరోజుల ముందువరకు సీసీకెమెరాలు పనిచేసాయి కానీ మా నాన్న హత్యకు ముందునుంచే సీసీకెమెరాలు పనిచేయకుండా పోయాయా అని ప్రశ్నించారు. తనకు సహకరించే వారిపై కూడా హత్యాప్రయత్నం జరిగే అవకాశాలు ఉన్నాయని, తమ కుటుంబ సభ్యులపై కూడా హత్యజరిగే అవకాశాలు ఉన్నాయని అనుమానం వ్యక్తం చేశారు. హత్యల వెనుక పోలీసులు, ఎమ్మెల్యే హస్తం ఉందని ఆరోపించారు. బచ్చన్నపేట, జనగామ పరిధిలో జరుగుతున్న అనుమానాస్పద మృతులపై విచారణ జరిపించాలని ఆయన డిమాండ్‌చేశారు.

# రిటైర్డు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



**జనగామ టౌన్, జూన్ 26 ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం తమ సమస్యల సాధనకు సీఎం కేసీఆర్‌కు చేరేవిధంగా సోమవారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, మండలాల తహసీల్దార్‌లకు వినతిపత్రాలు సమర్పించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం జిల్లా, మండలశాఖలను ఆదేశించారు. ఈసందర్భంగా జనగామ జిల్లాకేంద్రంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.మహేందం రెడ్డి, పెద్ది హరిబాబులు రిటైర్డు ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం అదనపు జిల్లా కలెక్టర్ రోహిత్‌సింగ్‌కు, తహసీల్దార్‌లకు వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రిటైర్డు ఉద్యోగులకు చెందిన ఒక శాతం మూలవేతనాన్ని మినహాయించుకుని పూర్తి స్థాయిలో ఈహెచ్‌సీ అమలు చేయాలని, కమ్యుటేషన్‌ను 15సంవత్సరాల నుంచి 12సంవత్సరాలు తగ్గించేందుకు విజ్ఞప్తి చేశారు. అలాగే పీఆర్‌సీని జూలై 1నుంచి అమలుపరచి ఐఆర్ చెల్లించుట, పెండింగ్ డీఆర్ చెల్లించాలని, ప్రతినెల మొదటి తేదీన పెన్షన్ చెల్లించాలని, 398కింద నియామకమైన ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, ఇ కుబేర్‌లో ఉన్న పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘంలో 85శాతం పెన్షనర్లు సంఘంలో సభ్యులుగా ఉన్నందున టీఎస్‌జీఆర్ ఇఏకి ప్రభుత్వ గుర్తింపు ఇవ్వాలన్నారు. జీవన వ్యయం విపరీతంగా పెరిగినందువలన కనీస పెన్షన్ 30వేలుగా నిర్ణయించుట, ఇతర సమస్యలపై పెన్షనర్ల సంఘంతో ప్రభుత్వ ఉన్నతాధికారులు చర్చలు జరిపి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు ఎన్.విష్ణువర్ధన్‌రెడ్డి, సీనియర్‌నాయకులు వి.యాదవరెడ్డి, ఎ.శోభ, హేమలత మల్లికార్జున్, మండల యూనిట్ పక్షాన ఉపాధ్యాయులు వి.విజయకుమార్, ప్రధాన కార్యదర్శి కొక్కొండ జగదీశ్వరాచారి, జబ్బార్, రియాజ్, ఉమ తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు సమాచారం ఇచ్చారని బదనాం చేయడం సరికాదు

## -జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.సుగుణాకర్‌రాజు



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
బచ్చన్నపేట మండలం సదాశివునిపేటకు చెందిన సుభద్ర పోస్టుమార్టం రిపోర్టును మార్చి తప్పుడు సమాచారం ఇచ్చారని కొంతమంది బదనాం చేయడం సరికాదని జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుగుణాకర్‌రాజు అన్నారు. ఆస్పత్రిలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2022, అక్టోబరు 20వ తేదీన సుభద్రను జిల్లా ఆస్పత్రికి తీసుకరాగా డ్యూటీడాక్టర్లు 6785 నంబర్‌లో అడ్మిట్ చేసుకున్నారన్నారు. ఆమెకు వరుసగా ఫిట్స్‌రావడంతో ఇంటివద్ద ఏమైనా సంఘటన జరిగిందా అనే విషయంలో డాక్టర్లు కుటుంబ సభ్యులను ప్రశ్నించారని, పాము కరిచి ఉండవచ్చునని మాత్రమే చెప్పారని, ఎటువంటి అనుమానాలు వ్యక్తం చేయలేదన్నారు. ఒంటి నిండా బురద ఉండడంతో పామకాటుకు సంబంధించిన ఇంజక్షన్‌తోపాటు ఫిట్స్ తగ్గించేందుకు మాత్రలు ఇచ్చామన్నారు. ఇదే సమయంలో సిటిస్కాన్ సైతం తీయడం జరిగిందన్నారు. పరిస్థితి కండీషన్‌గా ఉండడంతో గంటా 15నిముషాలపాటు జిల్లా ఆస్పత్రిలో ట్రీట్‌మెంట్‌చేసి రెఫర్ చేయడం జరిగిందన్నారు. పెద్దాస్పత్రికి తరలించే క్రమంలో సుభద్ర మార్గ మధ్యంలోనే చనిపోగా కుటుంబ సభ్యులు ఇక్కడకు రాకుండా మృతదేహాన్ని ఇంటికి తీసుకవెళ్లినట్లు స్పష్టం చేశారు. ఆమె చనిపోయిన 35రోజుల తరువాత అనేక అనుమానాల నేపథ్యంలో స్థానిక తహసీల్దార్ సమాచారం మేరకు జిల్లా ఆస్పత్రివైద్యులు పోస్టుమార్టం చేసేందుకు వెళ్లారన్నారు. అందరి సమక్షంలో డాక్టర్లు రాహుల్, ప్రదీప్ టీం నేతృత్వంలో వీడియో రికార్డు పర్యవేక్షణలో పోస్టుమార్టం చేసినట్లు వివరించారు. పోస్టుమార్టం చేసే సమయంలో డాక్టర్లు గుర్తించిన ప్రతీ అంశాన్ని నివేదికలో పొందుపరుస్తారన్నారు. అలాగే మరింత క్లారిటీ కోసం ఫోరెన్సిక్స్‌కు కూడా పంపించినట్లు, ఆ నివేదిక నేరుగా పోలీసులకు చేరుతుందన్నారు. సూపరింటెండెంట్ హోదాలో ఎవరూ కూడా పోస్టుమార్టం చేయరని, కావాలని కొంతమంది తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని డాక్టరన సుగుణాకర్‌రాజు అన్నారు. దేవాలయం లాంటి ఆస్పత్రిలో పనిచేస్తూ తమను నమ్ముకుని వచ్చే ఎంతోమందికి మెరుగైన వైద్యపరీక్షలు చేస్తామే తప్ప ఇటువంటి తప్పుడు పనులు ఎవరూ చేయరన్నారు. తమపై అనవసరంగా చేసిన ఆరోపణలపై లీగల్‌గా వెళ్లడంతోపాటు సమాచార కమిషన్‌కుసైతం వెళతామన్నారు. కాగా, దీనిపై జనగామ సీఐ ఎలబోయిన శ్రీనివాస్‌కు సైతం ఫిర్యాదు చేశామన్నారు. పోస్టుమార్టం చేసిన డాక్టర్ రాహుల్ మాట్లాడుతూ సుభద్ర బాడీని పోస్టుమార్టం చేసే సమయంలో ఆమెకు ఇంటర్నల్‌గా ఎటువంటి బోన్ ఫ్యాక్చర్ కాలేదని గుర్తించడం జరిగిందన్నారు.

# యాదగిరి కుటుంబానికి పరామర్శ

**చిల్పూర్ జూన్ 26 ప్రభాతవార్త :**
చిల్పూర్‌గ్రామానికి చెందిన మాచర్ల యాదగిరి కొద్దిరోజుల క్రితం మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయంను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర కుమారుడు ఇమ్మానుయేల్‌రాజ్ అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్‌సెల్ ఉపాధ్యక్షులు యాదవరెడ్డి, చింత ఎల్లయ్య, దుర్గాప్రసాద్, సునీల్, శ్రీనివాస్, మహేందర్, పవన్, బత్తినికిష్టయ్య, సాంబరాజు పాల్గొన్నారు.




# బాధిత కుటుంబానికి బియ్యం అందచేసిన కోతి అశోక్



**స్టేషన్‌ఘన్‌పూర్, జూన్ 26 ప్రభాతవార్త :**
మండలంలోని పామునూరు గ్రామంలో బండ ప్రమీల అనారోగ్యంతో మరణించగా ఆమె కుటుంబ సభ్యులైన బండ ఎల్లయ్య, వెంకటేశ్‌లకు అదే గ్రామానికి చెందిన కోతి అశోక్ ఆర్థికసహాయంతో పాటు 25కిలోల బియ్యం సోమవారం అందచేశారు. అదేవిధంగా సామల లక్ష్మి మరణించగా ఆమె కుటుంబ సభ్యులైన సత్యనారాయన, భాస్కర్‌లకు 25కిలోల బియ్యం ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా కోతి అశోక్ మాట్లాడుతూ గత ఐదుసంవత్సరాలుగా పామునూరు గ్రామంలో నిరుపేదలు ఎవరు మృతిచెందిన వారి కుటుంబానికి 25కిలోల బియ్యం ఇస్తున్నారన్నారు. తాను పెద్దగా డబ్బు ఉన్నవాడిని కాదు కానీ ఉన్నదాంట్లో నుంచి తనవంతు సహాయం చేయాలనేది తన కోరికన్నారు.

## యువత భవిష్యత్ ఉజ్వలంగా ఉంటుంది



**కొడకండ్ల, జూన్ 26 ప్రభాతవార్త :**
మండలకేంద్రంలో ప్రభుత్వ పాఠశాల, కళాశాల విద్యార్థిని విద్యార్థుల అంతర్జాతీయ మాధక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక ఎస్ఐ కొంరెల్లి మాట్లాడుతూ దేశంలో ప్రాణాంతక వ్యాధులు, నిరుద్యోగం, వాయుకాలుష్యం వంటి అనేక ప్రధాన సమస్యలకు డ్రగ్స్ కారణమని, రాజ్యాంగంలోని ఆర్టకల్ 21ప్రకారం ప్రతీ ఒక్కరికి స్వేచ్ఛగా జీవించే హక్కు కల్పించిందని, ఆ స్వేచ్ఛను ఎవరు భంగం కలిగించినా చట్టరిత్యా నేరమేనని విద్యార్థులు మాధక ద్రవ్యాలకు అలవాటు పడకుండా డ్రగ్స్ నిర్మూలిస్తే ఈ సమస్యలన్నింటికీ ముగింపు పలకవచ్చని, డ్రగ్స్‌ను అంతమొందించేందుకు విద్యార్థులు దేశమంతా కృషిచేస్తే డ్రగ్స్‌ను అంతమొందించడం పెద్దకష్టమేమి కాదని, యువత భవిష్యత్ ఉజ్వలంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ, పాఠశాల, కళాశాల విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానిక ఏఎస్ఐ కత్తిరమేష్, పాల్గొన్నారు.

## యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి

### -ఏసీపీ డి.రఘుచందర్



**స్టేషన్‌ఘన్‌పూర్, జూన్ 26 ప్రభాతవార్త :**
యువత మత్తుపదర్థాలకు దూరంగా ఉండాలని ఏసీపీ డి.రఘుచందర్ తెలిపారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం అలాగే అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ఏసీపీ ఆధ్వర్యంలో స్థానిక ఉన్నత శ్రేణి ఆరోగ్యకేంద్రం నుంచి గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఏసీపీ జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ఎంతోమంది యువకులు, గంజాయి, హెరాయిన్ వంటి మాదక ద్రవ్యాలకు అలవాటుపడి తమ విలువైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. తమ పరిసర ప్రాంతాల్లో ఎక్కడైనా గంజాయి తోటలు కనిపించినా, విక్రయించినా పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐ రాఘవేందర్, పోలీసు సిబ్బంది,వైద్య సిబ్బంది, విద్యార్థులు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# నిజమైన రైతు సర్కార్ నరేంద్రమోడీదే

**బచ్చున్నపేట, జూన్ 26 ప్రభాతవార్త :**
నిజమైన రైతు సంక్షేమ ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వమే అని బీజేపీ పార్టీ జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్రమోడీ నాయకత్వంలో పనిచేస్తున్న భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాల ద్వారానే దేశంలోని రైతులందరూ అభివృద్ధి చెందుతున్నారు. పేద రైతులకు ప్రతీ సంవత్సరం పీఎం కిసాన్ యోజన కింద రూ.6వేలు రైతులకు ప్రతీ కారుకు ప్రతి ఎకరాకు దాదాపుగా 18వేల రూపాయల ఎరువుల సబ్సిడీ కల్పిస్తూ పండించిన పంటకు మద్దతు ధర ప్రతి సంవత్సరం పెంచుకుంటూ తెలంగాణలో పండించిన ప్రతి గింజను కొంటున్నది కేంద్ర ప్రభుత్వమే. కేంద్ర ప్రభుత్వం ఫసల్‌బీమా యోజన ద్వారా రైతులకు పంట నష్టం జరిగితే ఆదుకుంటుంది కానీ తెలంగాణ రాష్ట్రంలో పసల్‌బీమా యోజన అమలు చేయకపోవడం వల్ల రైతులకు రావాల్సిన నష్టపరిహారం రావట్లేదు. మార్చ్ చెప్పేది నెలలో జరిగిన పంట నష్టపరిహారం కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు చెల్లించలేదు. రైతులకు పెన్షన్ తీసుకునే అవకాశాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం కల్పిస్తున్న విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. జీవన్‌జ్యోతి యోజన సుకన్య సమృద్ధియోజన, సురక్ష బీమా యోజన లాంటి ఎన్నో సామాజిక భద్రత బీమా పథకాలు తీసుకవచ్చి ప్రజలకు అండగా ఉంది. దేశంలో ఇప్పటివరకు నాలుగు కోట్ల గృహాలను ఆవాస్ యోజన పథకం కింద తెలంగాణ



రాష్ట్రంలో రెండున్నర లక్షల డబుల్ బెడ్‌రూం ఇండ్లకు నిధులు వచ్చిన విషయం తెలంగాణ ప్రజలు గమనించాలని అన్నారు.

## కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం..



**జఫర్‌గడ్, జూన్ 26 ప్రభాతవార్త :**
ముదిరాజ్ కులస్తులను దూషించడాన్ని నిరసిస్తూ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు సిహెచ్.సోమనర్సయ్య ఆధ్వర్యంలో మండలకేంద్రంలో ముదిరాజ్ కులస్తులు ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను సోమవారం దగ్ధం చేశారు. ఈసందర్భంగా కౌశిక్‌రెడ్డికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. ముదిరాజ్ కులస్తులను కౌశిక్‌రెడ్డి దూషించడం సిగ్గుచేటన్నారు. తక్షణమే ముదిరాజ్ కులస్తులకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్‌చేశారు. లేనిపక్షంలో కౌశిక్‌రెడ్డిని ఎక్కడికి వెళ్లినా ముదిరాజ్ కులస్తులు అడ్డుకుని తీరుతారని ఈసందర్భంగా వారు హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు అన్నెబోయిన భిక్షపతి, సిరబోయిన సంధ్య శ్రీనివాస్, యాతం నరసింహులు, నాయని రామస్వామి, యాకయ్య, ఎల్లస్వామి, ఎల్లయ్య, సంపత్, ఉప్పలయ్య, నర్సయ్య, సదానందం, దర్గయ్య, నరసింహులు, సుధాకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీపై బురద చల్లడం మానుకోవాలి



**బచ్చున్నపేట, జూన్ 26 ప్రభాతవార్త :**
దళిత పేదల సంక్షేమం కోసం అహర్నిశలు కృషిచేస్తున్న బీఆర్ఎస్ పార్టీపై బురద చల్లడం సరైంది కాదని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గంధమల్ల నరేందర్, గోపాల్‌నగర్ సర్పంచ్ మధుప్రసాద్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పోచన్నపేట గ్రామానికిచెందిన రిటైర్డు ఎంపీడీవో రామకృష్ణయ్య మృతిపట్ల వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. రామకృష్ణయ్య మృతికి కారకులైన వారు కస్టడీలో ఉన్నారని, తమ పార్టీ నుంచి నేరచరితుడైన గిరబోయిన అంజయ్యను సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. ఈ హత్య కేవలం గిరబోయిన అంజయ్య వ్యక్తిగత భూ వివాదాలకు సంబంధించిందే తప్ప పార్టీకి, ప్రజాప్రతినిధులకు ఎలాంటి సంబంధం లేదన్నారు. అయినప్పటికీ బీఆర్ఎస్ పార్టీ అంటే గిట్టని కొందరు వ్యక్తులు శవరాజకీయాలు చేస్తున్నారన్నారు. రిటైర్డుఎంపీడీవో హత్యకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించి వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఇంతకుముందే ప్రసారమాధ్యమాల ద్వారా కోరడం జరిగిందన్నారు. రామకృష్ణయ్య మృతిపై కొందరు వ్యక్తులు వారి కుటుంబాన్ని తప్పుదోవ పట్టిస్తూ పార్టీనాయకులను బదనాం చేస్తున్నారన్నారు. రామకృష్ణయ్య కుటుంబాన్ని తప్పుదోవ పట్టిస్తున్న వ్యక్తులపై చర్య తీసుకోవాలని, త్వరలోనే సీపీని కలుస్తామని తెలిపారు. కార్యక్రమంలో బందారపు వినయ్‌కుమార్, జంధ్యాల ఉపేందర్, బందారం కృష్ణ, తప్పట్ల వినోద్, అల్వాల మహిపాల్ పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ముందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా




**జనగామ, జూన్ 26 ప్రభాతవార్త :**
కార్పోరేట్ ప్రైవేటు పాఠశాలలో ఫీజులు నియంత్రణ చట్టం పకడ్బందీగా అమలు చేయాలని, మధ్యాహ్న భోజనానికి అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్ ముందు ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా కార్యదర్శి బానోతు ధర్మభిక్షం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా ధర్మభిక్షం మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యాసంవత్సరం ప్రారంభమై 15రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు ప్రభుత్వ విద్యారంగ సమస్యలు పరిష్కారం కాలేదని అన్నారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో యూనిఫాం, పాఠ్యపుస్తకాలు అందిస్తామని గొప్పగా ప్రకటించినా ఇప్పటికీ రాష్ట్రంలో యూనిఫాం, పాఠ్యపుస్తకాలు రాలేదని, విద్యాదినోత్సవానికి పాతబట్టలతోనే విద్యార్థులు హాజరయ్యారన్నారు. ఇక ఇంటర్ కళాశాలలో, కేజీబీవీలు, గురుకులాల్లో ఒక్కపుస్తకం ముద్రించి కళాశాలలకు పంపించలేదన్నారు. కార్పోరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నారని, పాఠశాల, కళాశాలలో ఫీజుల నియంత్రణ లేదని, ఫిజునియంత్రణ చట్టం చేయాలని డిమాండ్‌చేశారు. విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయకుంటే ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వికాస్, మహేందర్, విగ్నేష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు భరోసాగా నిలుస్తున్న నాగపురి కిరణ్‌కుమార్



**బచ్చున్నపేట, జూన్ 26 ప్రభాతవార్త :**
నియోజకవర్గంలో నిరుపేదలకు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్‌కుమార్‌గౌడ్ భరసాగా నిలుస్తున్నారని పడమటకేశ్వాపూర్ గ్రామస్తులు అన్నారు. మండలంలోని పడమటికేశ్వాపూర్ గ్రామం శివారు జయాల గ్రామానికిచెందిన నిరుపేద అయిన గిద్యాల బాలనర్సు ప్రమాదవశాత్తు సెంట్రింగ్ పనిలో భాగంగా బిల్డింగ్ పైనుంచి పడి మరణించారు. స్థానిక బీఆర్ఎస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్‌కుమార్ బాధిత గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ దీన స్థితిని చూసి చలించిన నాగపురి కిరణ్‌కుమార్ రూ.10వేలు వ్యక్తిగత ఆర్థికసాయం అందచేశారు. కార్యక్రమంలో గోపాల్, నిమ్మరాజిరెడ్డి, జంగిటి ప్రభాకర్, తాడెం నరేందర్, బండారి ఆంజనేయులు, నరసింహులు, జిల్లారమేష్, వేముల హరీష్, శివకుమార్, ప్రశాంత్, మహేష్, సుధాకర్, రాజేష్, రాజు, భాస్కర్, మహదేవ్, సురేష్, చింతల వేణు, గుండెరాజు, ఉదయ్‌కుమార్, అజయ్ పాల్గొన్నారు.

## జిల్లాలో పాఠశాలల బంద్ విజయవంతం : ఏబీవీపీ



**జనగామ టౌన్, జూన్ 26 ప్రభాతవార్త :**
ఏబీవీపీ జనగామ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సోమవారం పాఠశాలల బంద్ విజయవంతమైంది. ఈసందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోట హృతిక్‌సాయి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. ఈ యొక్క రాష్ట్రంలో సుమారు 8వేలకు పైగా ప్రభుత్వ పాఠశాలను మూసివేయడం జరిగిందన్నారు. అంతేకాదని ఉన్న పాఠవాలలో కూడా కనీస మౌళిక వసతులు లేకుండా నడిపిస్తున్నారని అన్నారు. పాఠశాలలు ప్రారంభమైనప్పటికీ కూడా ఇప్పటివరకు పాఠ్యపుస్తకాలను అందించలేని పరిస్థితుల్లో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. జిల్లాలో మండలానికి ఒక ఎంఈవో ఉండాల్సింది పోయి జిల్లాకు ఒక్క ఎంఈవోను చూడడం చాలా బాధకరమైన విషయం అన్నారు. విద్యార్థుల పరిస్థితులు పట్టించుకోవాల్సిన అధికారులు కూడా ప్రైవేటు యాజమాన్యాలతో చేతులు కలిపి విద్య వ్యవస్థను పూర్తిగా నాశనం చేస్తుందన్నారు. వెంటనే సమస్యలపై పరిష్కరించి మూసివేసిన పాఠశాలలను కూడా తిరిగి పునః ప్రారంభించాలని అన్నారు. లేనియెడల రాబోయే రోజుల్లో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పొన్నాల రమేష్, ఉమేష్, జగదీష్ పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ ఈవీఎం గోడౌన్ తనిఖీచేసిన కలెక్టర్

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**



ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ ఫస్ట్‌లెవల్‌చెకింగ్ కొనసాగుతున్న ప్రక్రియను జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య పరిశీలించారు. సోమవారం జనగామ కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ ఈవీఎం గోడౌన్‌లో కొనసాగుతున్న ఓటింగ్ మిషన్ ఈవీఎం, వివిప్యాట్స్, కంట్రోల్ యూనిట్స్, బ్యాలెట్‌యూనిటన్స, మొదటిస్థాయి తనిఖీలు ఈసీఐఎల్, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం సిబ్బంది సమక్షంలో జరుగుతున్నాయన్నారు. జూలై 2వరకు క్షుణ్ణంగా తనిఖీ చేస్తారని ఆయన తెలిపారు. తనిఖీల్లో కలెక్టర్ వెంట ఎన్నికల అధికారి అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు రావెల రవి,శ్రీనివాస్, బుచ్చిరెడ్డి, సోమయ్య, ప్రకాష్, వెంకట్‌రెడ్డి, జయకుమార్ తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి ఎమ్మెల్సీ కడియం పరామర్శ

**లింగాలఘణపురం, జూన్ 26 ప్రభాతవార్త :**
లింగాలఘణపురం మండలం పటేల్‌గూడెం గ్రామానికిచెందిన బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి బోయిని రాజు తండ్రి రాములు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ నిమ్స్‌లో సోమవారం మృతిచెందగా మృతుడి కుటుంబాన్ని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి పరామర్శించారు. ఆయనతోపాటు స్థానిక ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్‌రెడ్డి, జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, మండల నాయకులు నాగేందర్, రామచందర్, సర్పంచ్‌లు దూసరి గణపతి, శ్రీపాల్‌రెడ్డి, ఎంపీటీసీలు సిద్దుగౌడ్, నాయకులు మార్పు శ్రీనివాస్‌రెడ్డి, ఉడుగుల భాగ్యలక్ష్మి, గండి యాదగిరి తదితరులు ఉన్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## ప్రజావాణి సమస్యలను పరిష్కరించాలి

భూపాలపల్లి, జూన్26, (ప్రభాతవార్త



ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యతను ఇచ్చి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి 76 ధరఖాస్తులను తీసుకున్నారు. ప్రజావాణిలో వచ్చిన సత్వర పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు.

## ఉద్యోగ విరమణ అధికారికి సన్మానం

భూపాలపల్లి, జూన్26, (ప్రభాతవార్త



సింగరేణి జీఎం (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్)గా పనిచేస్తున్న కే కొండయ్య ఈనెల పదవి విరమణ చేయబోతున్న సందర్భంగా భూపాలపల్లి ఏరియా యాజమాన్యం సోమవారం ఘనంగా సన్మానం చేయటం జరిగింది. కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు ఉద్యోగ విరమణ చేస్తున్న కొండయ్యకు శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు సింగరేణిలో కొండయ్య చేసిన సేవలను కొనియాడారు. ఎస్‌ఓటుజీఎం బండి వెంకటయ్య, అధికారులు జోతి, రామలింగం, జీఎల్ ప్రసాద్, ఎన్‌విరావు, వెంకట్రామిరెడ్డి, రాజశేఖర్, విశ్వనాథ్, డాక్టర్ సురేష్, క్రాంతికుమార్, రాజగోపాల్, కృష్ణప్రసాద్, రజనీ, శ్యాంప్రసాద్ పాల్గొన్నారు.

## డ్రగ్స్ భూతంను తరమివేద్దాం

భూపాలపల్లి, జూన్26, (ప్రభాతవార్త

డ్రగ్స్ భూతంను తరమివేద్దామని సీనియర్ సివిల్ జడ్జీ జయరాంరెడ్డి అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నివారణ, అక్రమ రవాణ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. పట్టణంలోని మైనార్టీ గురుకుల జూనియర్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో జడ్జీ జయరాంరెడ్డి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. జడ్జీలు అంటే కేసులు పెట్టడం జైలుకు పంపటం మాత్రమే అందరికి తెలుసని, న్యాయసేవాధికార సంస్థ ఏర్పడినప్పటి నుండి ప్రజలతో మమేకం అవ్వటం జరుగుతుందని అన్నారు. అక్రమ సంపాదనకు అలవాటు పడి డ్రగ్స్ అమ్మకం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జీ రాంచందర్‌రావు, కాలేజ్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, డిప్యూటి లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ అక్షయ, ప్రియాంక, మధు, బల్ల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



# దొడ్డు రకం వడ్ల సాగు వద్దు

-జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ భాస్కర్

టేకుమట్ల, జూన్ 26, (ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ వానకాలం వరి పంట సాగులో భాగంగా దొడ్డు రకమైన 1001 వడ్లలను సాగు చేయకూడదని జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యవసాయ అధికారి విజయభాస్కర్ అన్నారు. సోమవారం మండల విజయభాస్కర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో సోమవారం మండల రైతు మండల కో ఆర్డినేటర్ కూర సురేందర్ రెడ్డి అధ్యక్షతన రైతు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యవసాయ అధికారి విజయభాస్కర్ హాజరై ఆయన మాట్లాడుతూ రైతులు వరి పత్తి మిరప పంట సాగులో స్థానిక వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారుల సూచనలు సలహాలు తీసుకుంటూ పంటలను సాగు



చేసుకోవాలన్నారు. ఆయిల్ ఫామ్ సాగు చేసుకోవడం వల్ల రైతులు ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందుతారని టేకుమట్ల మండలంలోని ప్రతి రైతు ఆయిల్ ఫామ్ పై అవగాహన కలిగి ఉండాలని ఆయన అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నూతనంగా ఎన్నికైన రైతు బంధు కార్యవర్గ జిల్లా సభ్యుడు బిక్కనేని సంపత్‌రావును సర్పంచులు ఎంపిటిసి సభ్యులు శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి, జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, రైతు బంధు జిల్లా కోఆర్డినేటర్ హింగె మహేందర్ మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచులు పొలాల సరోత్తమ్‌రెడ్డి, బిల్లకంటి ఉమేందర్‌రావు, ఎంపిటిసి సభ్యులు ఆది సునిత రఘు, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు సంగి రవి, వ్యవసాయ విస్తరణ అధికారులు, వివిధ గ్రామాల రైతులు తదతరులు పాల్గొన్నారు.

## కష్టపని చేస్తే గెలుపు మనదే

భూపాలపల్లి, జూన్26, (ప్రభాతవార్త



వచ్చే నాలుగు నెలల పాటు కష్టపడి పని చేస్తే గెలుపు మనదే అని టీపీసీసీ మెంబర్, భూపాలపల్లి నియోజక వర్గ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పట్టణంలోని 30 వార్డులకు చెందిన ముఖ్య కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో బిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం కాంగ్రెస్ అని వచ్చే ఎన్నికల్లో గెలిచి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. గెలుపు కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని కోరారు. రాష్ట్రంలో ఎలాంటి ప్రగతి సాధించకుండా దశాబ్ది ఉత్సవాలను జరుపుకోవటాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబం మాత్రమే బాగుపడిందని, ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని విమర్శించారు. టీపీసీసీ మెంబర్ చల్లూరి మధు, జిల్లా ప్రధాన కార్యదర్శి దూడపాక శంకర్, మహేష్‌రెడ్డి, నాయకులు మండల తిరుపతి, భువనసుందర్, పోరిక సమ్మయ్యనాయక్, కర్ణాకర్, తోట సంతోష్, రాంనేని రవీందర్, అంబాల శ్రీనివాస్, పిప్పాల రాజేందర్, వెంకీయాదవ్, భూమయ్య, శ్రీనివాస్, పాల్గొన్నారు.

## గౌడ విద్యార్థులకు ఆర్థిక సహాయం

భూపాలపల్లి, జూన్26, (ప్రభాతవార్త



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సోమవారం గోపా ఆద్వర్యంలో విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో గోపా ఆద్వర్యంలో పదవ, ఇంటర్, ఐటిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదుతో పాటు సర్టిఫికెట్స్, ప్రతిభ పురస్కారాలను అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన ఆరుగురు గౌడ విద్యార్థులకు పురస్కారాలను అందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, గోపా జిల్లా కన్వీనర్ బుర్ర సునిత, మోకుదెబ్బ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్ర కుమారస్వామి, కో కన్వీనర్ బుర్ర సదానందం, నాయకులు కోల రాజమల్లుగౌడ్, బుర్ర రాకేష్, మాటూరి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలి

భూపాలపల్లి, జూన్26, (ప్రభాతవార్త





ప్రతి కేసు విషయంలో సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో పోలీస్ అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌లో నమోదైన పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకొని త్వరితగతిన విచారణ చేపట్టి సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. షీటీమ్స్, సైబర్‌క్రైమ్, అక్రమ మానవ రవాణ వంటి అంశాలపై అన్ని పోలీస్ స్టేషన్‌ల పరిధిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టి ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. రౌడీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలపై ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని తెలిపారు. విధుల పట్ల నిబద్ధతతో నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ నేరస్తులనకు శిక్షపడే విధంగా చేస్తూ బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా పనిచేయాలన్నారు. విధుల పట్ల అలసత్వం వహిస్తే శాఖపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమీక్షలో అడిషినల్ ఎస్పీ ఏఆర్ శ్రీనివాస్, భూపాలపల్లి, కాటారం డీఎస్పీలు రాములు, రాంమోహన్‌రెడ్డి, వర్టికలన డీఎస్పీ కిషోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి బీజేపీ కార్యక్రమం

భూపాలపల్లిరూరల్, జూన్26, (ప్రభాతవార్త



ఇంటింటికి బీజేపీ కార్యక్రమంలో భాగంగా సోమవారం జయశంకర్ భూపాలపల్లి పట్టణంలోని 20వ వార్డులో పట్టణ అధ్యక్షుడు సామల మధుసూదన్‌రెడ్డి, శక్తి కేంద్ర ఇంచార్జీ బట్టు రవి ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రధానమంత్రి 9 ఏళ్ల పాలన పూర్తిచేసుకున్న సందర్భంగా ఇంటింటికి బీజేపీ కార్యక్రమంను నిర్వహించి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను వివరించటం జరుగుతుందని వెల్లడించారు. మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈనెల 22 నుండి 30 వరకు ప్రతి రోజు బూత్ పరిధిలోని 100 కుటుంబాలను కలవటం జరుగుతుందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేయాలని కోరటం జరుగుతుందన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల గణపతి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దొంగల రాజేందర్, నాయకులు తుమ్మేటి రాంరెడ్డి, మండల రఘునాథ్‌రెడ్డి, పట్టెం తిరుపతి, శ్రీనివాస్, నాంపల్లి కుమార్, బూర పద్మ, తోట ఓదెలు, కోరే సుధాకర్, కాజీపేట భద్రయ్య, రమేష్, హరీష్ పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**మహబూబాబాద్, జూన్26, ప్రభాతవార్త**

ప్రజల నుండి స్వీకరించిన ధరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఒసిలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ సెల్‌లో ప్రజల నుండి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా గార్లమండలం బాలాజీతండాకు చెందిన సిద్దబోయిన రాంబాయమ్మ తనకు శేరిపురం రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 335లో 4.13ఎకరాల భూమిని 1980నుండి తమ ఆదీనంలో ఖాస్తులో ఉన్నామని తెలంగాణ



ప్రభుత్వం గిరిజనులకు పట్టాపాస్ పుస్తకాలు పంపిణీ చేసిన లిస్టులో తన ఒక్కరికే పాస్‌బుక్ రాలేదని, తన పేరు లిస్ట్‌లో లేదని విచారంచి తనకు పట్టాపాస్‌పుస్తకం ఇప్పించాలని కోరారు. మహబూబాబాద్ మండలం ఈదులపూసపల్లి గ్రామానికి చెందిన ఎస్‌కె సవేరా డిగ్రీ పూర్తిచేసి ఏఎన్ఎం ట్రెనింగ్ అర్హత కలిగి ఉన్నానని తాను రోజువారి కూలీ పనిచేసుకుంటూ జీవనం గడుపుతున్నానని తనకు నలుగురు పిల్లలు ఉన్నారని ఆర్థికంగా కుటుంబ పోషణ ఇబ్బంది అవుతుందని ఏదైనా ఉపాధి ఇప్పించి ఆదుకోవా లని ధరఖాస్తు చేసుకుంది. గ్రీవెన్స్ సెల్‌లో మొత్తం 148ధరఖాస్తులు వచ్చాయని సత్వర పరిష్కారానికై అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డివో సన్యాసయ్య, జెడ్పిసిఈవో రమాదేవి, డిడబ్ల్యూవో వరలక్ష్మి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కబ్జాస్థలాన్ని విడిపించి న్యాయం చేయండి

**మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ప్రభాతవార్త**

జిల్లాలోని గార్ల మండలకేంద్రానికి చెందిన బాడిన లక్ష్మి తన భూమిని ప్రభుత్వ ఉపాద్యాయుడైన అజ్మీర మంగిలాల్ కబ్జాచేసి ఇల్లు కట్టుకున్నాడని ఆరోపించారు. సోమవారం జిల్లాకేంద్రంలోని అంబ్కేదర్ విగ్రహం ఎదుట కుమ్మరిసంఘం నాయకులతో కలసి నిరసన చేపట్టారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. గార్లమండలకేంద్రంలో కొంత స్థలాన్ని కొనుగోలు చేసి ఇల్లు నిర్మించుకోగా వాస్తురిత్యా కొంత స్థలం మిగులగా అట్టి స్థలాన్ని అజ్మీర మంగిలాల్ అనే ప్రభుత్వ ఉద్యోగి తప్పుడు పత్రాలు సృష్టించి ధౌర్జన్యంగా కబ్జాచేసి ఇల్లు నిర్మించుకున్నాడని



ఇదేంటని ప్రశ్నిస్తే అతని భార్యతో కలసి తనపై దాడిచేశారని, తన ఇంట్లోని టైల్స్‌ని ధ్వంసం చేశారని తెలిపారు. ఎదురు తిరిగితే ఎస్టీ కేసు పెట్టి జైలుకు పంపుతామని బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు కూడా చేయడం జరిగిందని, సొంత ఇంటిని కూడా లాక్కోవాలని ప్రయత్నాలు చేస్తున్న నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కుమ్మరసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నిదానపల్లి బాలకృష్ణ మాట్లాడుతూ.. బాధితులైన లక్ష్మి దంపతులకు రెవిన్యూ అధికారులు న్యాయం చేయాలని, కుమ్మర సామాజిక వర్గ ప్రజలపై దౌర్జన్యానికి దిగితే సహించేది లేదని బాదితులకు న్యాయం జరుగకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాధిత బందువులు, జిల్లా కుమ్మరిసంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడిపై విత్తనాలు అందించాలి



**మహబూబాబాద్, జూన్26, ప్రభాతవార్త**

నాణ్యమైన విత్తనాలు సబ్సిడిపై అందించి కల్తీ విత్తనాలను అరికట్టాలని అఖిలభారత రైతుకూలీ సంఘం ఏఐకెఎంఎస్ రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.సక్రులు కోరారు. సోమవారం సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం సంఘం జిల్లా అధ్యక్షుడు యాస వెంకటనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. ప్రస్తుతం వ్యవసాయ సీజన్ ప్రారంభమైనందున రైతులకు అన్నిరకాల విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు ప్రభుత్వం అందుబాటులో ఉంచి సరఫరా చేయాల్సి ఉండగా వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యం మూలంగా గిడ్డంగుల్లో, పిఎసిఎస్‌లలో ఎరువులు, పురుగుమందులు నేటికి లేకపోవడం విచారకరం అన్నారు. అధికారుల నిర్లక్ష్యం మూలంగా రైతులు ప్రైవేట్ వ్యాపారుల వద్ద అధిక ధరలకు కొనుగోలు చేస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత ఎన్నికల్లో రుణమాఫీ చేస్తామని కేసీఆర్ ప్రభుత్వం హామి ఇచ్చి నేటికి అమలుచేయకపోవడం దురదృష్టకరం అన్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, సీతారామప్రాజెక్టు నీటిని బయ్యారం పెద్దచెరువుకు అనుసందానం చేయాలని, బిఎన్ గుప్తా తులారం ప్రాజెక్టు కింద అసంపూర్తిగా నిలిచిన పంట కాలువలను శాశ్వత మరామత్తులు వెంటనే చెపట్టాలన్నారు. లేనిపక్షంలో రైతాంగ ఉద్యమాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కోశాధికారి ఆలకుంట్ల సాయిలు, సహాయ కార్యదర్శి ఎస్‌కె బాబు, జిల్లా నాయకులు సమ్మన్న, వీరభద్రం, బిక్షపతి, శ్రీను, మానియా, కృష్ణ, యాకన్న, జ్యోతి, సురేష్, సునిత, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని ఈస్థాయికి ఎదిగా

*-డోర్నకల్ నియోజకవర్గంలో ఓటు అడిగే హక్కు నా ఒక్కడికే ఉంది-ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే రెడ్యానాయక్*

**కురవి, జూన్26, ప్రభాతవార్త**

డోర్నకల్ నియోజకవర్గ ప్రజలను ఓటు అడిగే హక్కు తన ఒక్కడికే ఉందని డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అన్నారు. సోమవారం మండలంలోని అయ్యగారిపల్లి గ్రామంలో కురవి ఎంపిపి గుగులోతుపద్మావతిరవినాయక్ అధ్యక్షతన జరిగిన కురవి మండలకార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో డోర్నకల్ నియెజకవర్గంలో బిఆర్ఎస్ జెండాను ఎగురవేసేందుకు మండలంలోని అన్నిగ్రామాల బిఆర్ఎస్ కార్యకర్తలు కృషిచేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లిన నా ఒక్కడికే ఓటు అడిగే హక్కు ఉందని అన్నారు. సొంతపార్టీలోనే ప్రతిపక్షం ఉందని ఎన్నో వ్యయ ప్రయాసాలకొర్చి ఎందరినో ఎదుర్కొని ధైర్యంతో నిలబడ్డానన్నారు. రాబోయే ఎన్నికల్లో తనను



మరోసారి ఆదరించాలని కోరారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను గ్రామగ్రామాన అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బజ్జూరి ఉమపిచ్చిరెడ్డి, దొడ్డ గొవర్ధన్‌రెడ్డి, గార్లపటి వెంకట్‌రెడ్డి, కురవి సర్పంచ్ నూతక్కి పద్మానర్సింహరావు, ఎంపిటిసి చిన్నంభాస్కర్, నాగిరెడ్డి, బుక్క వీరన్న, మండలంలోని పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

### ఈ.వి.ఎంల పరిశీలన పటిష్టంగా చేపట్టాలి

**మహబూబాబాద్, జూన్26, ప్రభాతవార్త**



ఈ.వి.ఎంల పరిశీలన పటిష్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక ఆదేశించారు. సోమవారం జిల్లాకేంద్రంలో ఉన్న ఈ.వి.ఎం గోడౌన్‌లో చేపడుతున్న పరిశీలన కార్యక్రమ ఏర్పాట్లను అదనపు కలెక్టర్ డేవిడ్‌తో కలసి సందర్శించారు. ఈ.వి.ఎంల వివరాలను అడిగి తెలుసుకున్నారు. గతంలో బ్యాలెట్ యూనిట్‌లు 958, కంట్రోలింగ్ యూనిట్‌లు 750 ఉండగా 810వి.వి పాట్‌లు ఉన్నాయని మొత్తంగా 2518 ఉన్నాయన్నారు. కొత్తగా జిల్లాకు బ్యాలెట్ యూనిట్‌లు 185, కంట్రోల్ యూనిట్‌లు 136 ఉండగా 60వివిపాట్‌లు వచ్చాయన్నారు. పాతవి, కొత్తవి కలిపి 2899ఈవిఎంలను అధికారులు సమగ్రంగా పరిశీలన జరిపి నివేదిక ఇవ్వాలన్నారు. కలెక్టర్ వెంట తహశీల్దారు ఇమ్మానియెల్, ఎన్నికల సెక్షన్ తహశీల్దారు రాఘవరెడ్డి, సిబ్బంది రంజిత్, విజయ్ పాల్గొన్నారు.

### నేడు సికిల్‌సెల్ అనీమియా ప్రోగ్రాం ప్రారంభం



**మహబూబాబాద్, జూన్26, ప్రభాతవార్త**

నేడు సికిల్‌సెల్ అనీమియా ప్రోగ్రాంను జిల్లాకేంద్రంలోని ఏరియా ఆసుపత్రిలో ప్రధానమంత్రి మోడీ చే వర్చువల్‌గా ప్రారంబించడం జరుగుతుందని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్‌రాజు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఏర్పాట్లను వైద్యులతో కలసి పర్యవేక్షించారు. జిల్లాలోని ఏజెన్సీలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో, ఆరోగ్య ఉప కేంద్రాల్లో ఈ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆయన వెంట డిప్యూటి డియంహెచ్‌వో అంబరీష, డిఐఒ ప్రోగ్రామ్ ఆఫిసర్ డాక్టర్ రాజకుమార్, సబ్‌యూనిట్ ఆఫిసర్ శ్రీనివాస్, డెమో ఇంచార్జ కెవి రాజు, డిపిఒ రుక్మొద్దిన్, కృష్ణార్జునరావు, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, డిప్యూటి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకట్, డిఈఐసి మేనేజర్ జ్ఞానేశ్వర్, ఫిజియోథెరపిస్ట్ శాలిని తదితరులు ఉన్నారు.

### ఓటు గుర్తింపు కార్డును సరిచేసుకోవాలి

**మరిపెడ, జూన్26, ప్రభాతవార్త**



తప్పులు దొర్లిన ఓటు గుర్తింపు కార్డును సరిచేసుకోవాలని తహశీల్దారు పిల్లి రాంప్రసాద్ తెలిపారు. సోమవారం మండలకేంద్రంలోని తహశీల్దారు కార్యాయంలో ఆయన మాట్లాడుతూ.. తప్పులు దొర్లిన ఓటు గుర్తింపు కార్డుదారులు బూత్ అధికారులను సంప్రదించాలన్నారు. బిఎల్ఓలు తప్పనిసరిగా ఇంటింటా సర్వే నిర్వహించాలన్నారు. 18సంవత్సరాలు నిండిన వయోజనులు నూతన ఓటరు ఫారం-6కు పాస్‌పోటో, ఆధార్‌కార్డు జీరాక్స్, స్టడిసర్టిఫికెట్ జతచేసి బిఎల్‌వోకు సమర్పించాలన్నారు. ఈ అవకాశాన్ని అర్హులందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వారి వెంట డిప్యూటి తహశీల్దారు రాజు తదితరులు ఉన్నారు.

### ఎల్‌హెచ్‌పిఎస్ డోర్నకల్ ఇంచార్జ్‌గా మంగిలాల్‌నాయక్

**కురవి, జూన్26, ప్రభాతవార్త**

మండలంలోని చంద్యతండాకు చెందిన గుగులోత్ మంగిలాల్‌నాయక్‌ను ఎల్‌హెచ్‌పిఎస్ డోర్నకల్ నియోజకవర్గ ఇంచార్జ్‌గా నియమిస్తున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భూక్య కోటియానాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుగులోతు భీమానాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బిక్షంనాయక్, బానోత్ రమేష్‌నాయక్, వినోద్‌నాయక్‌లు రాష్ట్రకమిటీ సమావేశంలో ప్రకటించారు. మంగిలాల్‌నాయక్ మాట్లాడుతూ.. తాను చేసిన అనేక పోరాటాలను గుర్తించి నియోజకవర్గ ఇంచార్జ్‌గా నియమించారని, ప్రతి తండాలోనూతన కమిటీలు వేసి ప్రజా సమస్యల పరాష్కారానికై నిత్యం పోరాటం చేస్తామన్నారు. ఇంతటి అవకాశం కల్పించిన రాష్ట్ర నేతలకు, జాతీయ అధ్యక్షులు బెల్లయ్యనాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీ నాయకుల దౌర్జన్యాలు అరికట్టాలి

నెల్లికుదురు (తొర్రూరు రూరల్), జూన్ 26, ప్రభాతవార్త



రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అండతో భూ ఆక్రమణలు చేసి దౌర్జన్యాలకు పాల్పడుతున్న బిఆర్ఎస్ నాయకులకు అడ్డుకట్ట వేయాలని మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు జక్కుల రాంరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలో గత రెండు రోజుల క్రితం తవిసి వెంకన్న అనే రైతు తన భూమిని కబ్జాచేస్తున్నారనే భయంతో పురుగుల మందు త్రాగి ఆసుపత్రి పాలు కాగా నాయకులతో కలసి అతన్ని పరామర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మంత్రి అండతో అధికారపార్టీ నాయకులు భూములను కబ్జాచేస్తూ దాడులకు తెగబడుతున్నారని, ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఇది ఎంతవరకు సమంజసం అన్నారు. గతంలో చాపల పూలమ్మ దగ్గరి నుండి ప్లాట్‌తీసుకొని ఇంటిపన్ను, కరెంట్ బిల్ కడుతున్నప్పటికీ దొడ్డ దామోదర్ అనే వ్యక్తి మచ్చ సోమయ్య అండదండలతో బాధిత కుటుంబానికి పలుమార్లు ఫోన్‌చేసి బెదిరించడమే కాకుండా ఇంటి వద్దకు రౌడీలను పంపించి మిమ్మల్ని ఏం చేయడానికైనా వెనుకాడబోమని అమ్మితే ప్లాట్ అమ్మడమా లేకుంటే మాది కొనమని ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. మంగళపల్లి వినయ్, నాగపురి అశోక్‌లు మంత్రి అండతో బాధితుని స్థలంలో కందకం తీస్తుంటే ఇదేంటని ప్రశ్నించగా ఇద్దరు కలసి వెంకన్నపై దాడిగి దిగారు. కనీసం పోలీసులు కూడా పట్టించుకోకపోవడంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడని ఇది అత్యంత దారుణమన్నారు. వెంటనే విచారణ చేపట్టి బాద్యులపై కఠినచర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టిసెల్ మండల అధ్యక్షుడు జాటోతు రవినాయక్, జిల్లా నాయకులు కందాడి అశోక్‌రెడ్డి, మేకల కుమార్, ఎస్సిసెల్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, కర్ర అశోక్‌రెడ్డి, దీకొండ మధు, ప్రవీణ్, అభిరాం, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు వార్త

## పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి

నెల్లికుదురు (తొర్రూరు రూరల్), జూన్ 26, ప్రభాతవార్త



పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గంగాదరి సిద్దు డిమాండ్ చేశారు. సోమవారం సమస్యల పరిష్కారానికై ఎబివిపి రాష్ట్రశాఖ పిలుపుమేరకు తరగతుల బహిష్కరణ చేపట్టాగ సంపూర్ణంగా బంద్ జరిగిందని తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌళిక సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇంతవరకు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు కూడా అందించలేదన్నారు. దశాబ్ది ఉత్సవాలపై ఉన్న శ్రద్ధ విద్యార్థులపై లేదన్నారు. కార్పోరేట్ పాఠశాలల్లో లక్షల్లో ఫీజు వసూలు చేస్తుంటే కేసీఆర్ సర్కార్ మొద్దునిద్ర వీడడం లేదన్నారు. ఫీజుల నియంత్రణపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పేద, బడుగు బలహీన వర్గాలకు విద్యను దూరం చేసేవిధంగా కేసీఆర్ సర్కార్ పనిచేస్తుందని దుయ్యబట్టారు. వెంటనే స్పందించి అధికఫీజులను అరికట్టి, పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధనుష్, సాయి, గణేష్, మహేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలి

నర్సింహులపేట, జూన్ 26, ప్రభాతవార్త



విద్యార్థుల్లో నమోదు శాతాన్ని పెంచాలని మండల నోడల్ అధికారి శ్రీలత అన్నారు. సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో పాఠశాలలను సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ....ఉపాధ్యాయులు ఖచ్చితమైన సమయపాలన పాటించాలని పలు సూచనలు, సలహాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి

మంథని - ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ సోమవారం విశ్రాంత ఉద్యోగులు తాహసీల్దార్ గిరి కి వినపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యంతపెద్ద సంఖ్యతో తమ సభ్యత్వం కలిగి ఉన్న తమ సంఘం 1983లో ఏర్పడిందని రాష్ట్రంలోని 33 జిల్లా శాకలు 262 మండల శాఖలు కలిగి ఉందన్నారు. హైదరాబాద్‌లో పాటు వివిధ జిల్లాలో 100 స్వంత భవనాలు కలిగి ఉన్న సంఘమని వారు తెలిపారు. విశ్రాంత ఉద్యోగుల సమస్యల కోసం అనునిత్యం పోరాటం చేస్తున్నామని వారు తెలిపారు. పెన్షనర్లు వివిధ ఆనారోగ్య కారణాలతో ఆసుపత్రుల్లో లక్షల్లో బిల్లులు చెల్లించవలసి వస్తున్నందున 1వ పిఆర్‌సి సిఫారసు కు అనుగుణంగా పెన్షనర్ల మూల వేతనం నుండి 1శాతం మినహాయించి పూర్తిస్తాయిలో ఇహెచ్ఎస్ నను అమలు పర్చాలని వారు కోరారు. ప్రభుత్వం రెండవ పిఆర్సీని నియమించి ఐఆర్ చెల్లించాలన్నారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న రెండు డిఆర్‌లను చెల్లించాలని ప్రతినెల ఒకటవ తేదీనే పెన్షన్ చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు మార్పాక సత్యనారాయణ, కార్యదర్శి తనుగుల విజయ్‌కుమార్, కోశాదికారి కొమురోజు శ్రీనివాస్, పెద్దపల్లి జిలా్ల అసోషియేట్ అధ్యక్షుడు చందుపట్ల సుధాకర్‌రెడ్డి, ప్రతినిధులు శశికళ, ఖాజామోయినోద్దీన్, అవధాని మోహన్‌శర్మ, కొంతం

## బహుజన రాజ్యం సాధిద్దాం : బిఎస్పీ

నర్సింహులపేట, జూన్ 26, ప్రభాతవార్త



భారతదేశంలో మొట్టమొదటిగా రిజర్వేషన్‌లు అమలు చేసిన మహనీయులు సాహుఛత్రపతి సాహు మహారాజ్ స్పూర్తితో బహుజనుల రాజ్యం సాధిద్దామని బిఎస్పీ జిల్లా కార్యదర్శి ఐనాల పరుశరాములు అన్నారు. సోమవారం మండలంలోని పెద్దనాగారం గ్రామంలో బిఎస్పీ ఆధ్వర్యంలో గ్రామపార్టీ అధ్యక్షులు మండల మహేష్ అధ్యక్షతన జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి ముందుగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్ళర్పించారు. అనంతరం మాట్లాడుతూ....భారతదేశంలో మనుధర్మశాస్త్రం ఈదేశంలోని మెజారిటీ ప్రజలను శుద్రులుగా, అతి శూద్రులుగా, అంటరాని తనం వారిగా ముద్రవేసి దేశంలోనే సగబాగం ఉన్న స్త్రీలను బానిసలుగా చేసి విద్య, వైద్యం, ఉద్యోగం, అధికారంతోపాటు కనీస మానవ హక్కులన్నింటిని నిషేదించిందన్నారు. ఈ కార్యక్రమంలో మరిపెడ మండల అధ్యక్షులు జినుక కృష్ణమూర్తి, స్థానిక నాయకులు మందుల లక్ష్మినారాయణ, మందుల నాగన్న, బాలకృష్ణ, శ్రీకాంత్, ఉప్పలయ్య, వీరయ్య, రాములు, వినోదు, ఉపేందర్, సునిల్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలి

మంథని - ప్రభాతవార్త



మాదకద్రవ్యాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని మంథని సీనియర్ సివిల్ జడ్జి డా. భారతి అన్నారు. సోమవారం మంథని కోర్టు ఆవరణలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్బంగా న్యాయ సేవాదికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా న్యాయమూర్తి మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వాటికి దూరంగా ఉంటూ మంచి భవిష్యత్తును ఏర్పాటు చేసుకోవాలనని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి స్వాతిగౌడ్, బార్ అసోషియేషన్ ఉపాధ్యక్షులు కె. రఘోత్తంరెడ్డి, న్యాయవాదులు శశిభూషణ్‌కాచే, కన్నూరి శ్రీహరితో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## పఠన సామార్థ్యాన్ని పెంపొందించుకోవాలి

నెల్లికుదురు, జూన్ 26, ప్రభాతవార్త



విద్యార్థులో పఠన సామార్థ్యాన్ని పెంపొందించుకోవాలని స్థానిక ఏఈఓ గుగులోతు రామునాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పఠనోత్సవ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో తెలుగు, ఇంగ్లీష్, హిందీ మాధ్యమాల్లో పాటలను చదివించారు. అనంతరం మాట్లాడుతూ....ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను ఆణిముత్యాలుగా తయారుచేసి సమాజానికి అందించేందుకు విద్యా వ్యవస్థలో కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు జూలై 31 వరకు పఠనోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలుపుతూ, ప్రతి పాఠశాలలో ఉపాద్యాయులు ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిద పాఠశాలల ఎచ్ఎంలు, ఉపాద్యాయులు, సిఆర్‌పిలు బైరు కవిత, జంపాల కవిత, ఐఈఆర్‌పి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ, ప్రభాతవార్త :

ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం సందర్భంగా భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుండి స్వామివారిని దర్శించుకునేందుకు విచ్చేసిన భక్తులు ఆలయ ధర్మగుండంలో పుణ్య స్నానాలు ఆచరించారు. అనంతరం స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైన కోడెమొక్కుతో పాటు ఇతర ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



గూడూరు, జూన్ 26, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొం టున్న సమస్యలను ప్రభుత్వం సానుభూతితో పరిశీలించి వెంటనే పరిష్కరించాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం గూడూరు యూనిట్ అధ్య క్షుడు రావుల సత్యనారాయణ విజ్ఞప్తి చేసారు. ఈమేరకు సంఘం పక్షాన సోమవారం తహసిల్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షనర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని, ప్రభుత్వం దీనిపై దృష్టి సారించాలన్నారు. విశ్రాంత ఉద్యోగులకు ఒకటవ పిఆర్‌సి నిబంధనలకు అనుగుణంగా చర్యలు చేపట్టి పూర్తి స్థాయిలో ఇహెచ్ఎస్ అమలు చేయాలని, రెండవ పిఆర్‌సిని జులై నుండి అమలు పరచి ఐఆర్ చెల్లించాలని, పెండింగ్ డిఆర్‌ల చెల్లింపులకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఇ-కుబేర్‌లో నెలల తరబడిగా పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే క్లియర్ చేయాలని, పెన్షనర్ల కనీస పెన్షన్‌ను రూ.30వేలుగా నిర్ణయించి ప్రతి నెల ఒకటవ తేదీనే పెన్షన్ చెల్లింపులు జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు, ఉపాధ్యాయులు వివిచారి, కొమురయ్య, ఉప్పల య్య, యాదగిరి, ప్రభాకర్‌రావు, కృష్ణమూర్తి, భద్రయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం అందించాలి




కేసముద్రం, జూన్ 26, ప్రభాతవార్త

రేషన్ దుకాణాల ద్వారా కార్డు దారులకు సన్నబియ్యం అందించాలని సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ ప్రభుత్వాన్నిడిమాండ్ చేసారు. ఈమేరకు సోమవారం స్థానిక సివిల్ సప్లయ్ గోదాముల ఎదురుగా సిపిఐ పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రభుత్వం సరఫరా చేసే సరుకులపై దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న పేద ప్రజలు ఆధార పడి ఉన్నారని అన్నారు. ఎన్నికల ముందు నిత్యా వసర ధరలను అదుపు చేస్తామని ఇచ్చిన హామీని పాలకులు విస్మరించారని విమర్శించారు. గతంలో రేషన్ దుకాణాల ద్వారా ప్రభుత్వం 9 రకాల నిత్యావసర సరుకులను పంపిణీ చేసేదని, ఇప్పుడు కేవలం బియ్యం మాత్రమే ఇస్తూ చేతులు దులుపుకుంటున్నారని ఆరోపించారు. ప్రజలపై భారం తగ్గించేందుకు కేరళ ప్రభుత్వం తరహాలో 21 రకాల నిత్యావసర సరుకులను ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు అందించాలని డిమాండ్ చేసారు. ధర్నా అనంతరం గోదాంల ఇంచార్జికి మెమోరాండం అందజేసారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు లక్ష్మీనర్సయ్య, భాస్కర్, రవి, ఉపేందర్, శ్రీను, వెంకన్న,రవి, సంపత్, రమేష్ పాల్గొన్నారు.

# బిల్ట్ పీఎఫ్ కార్మికులను గాలికి వదిలేశారా



**వారి గురించి మాట్లాడే వారు కరువు**

**యాజమాన్యం, నాయకులు పట్టించుకోరా**

మంగపేట జూన్26, ప్రభాతవార్త

మంగపేట మండలంలోని కమలాపురం బిల్ట్‌లో పని చేసిన పీఎఫ్ కార్మికులకు ఎటువంటి సెటిల్‌మెంట్ చేయకుండా వట్టి చేతులతో బయటకు పంపారు. 2014ఏప్రిల్ 4వ తేదిన రాత్రికి రాత్రే విధులకు రాకుండా వారికి ఎటువంటి సమాచారం ఇవ్వకుండా బిల్ట్ గేటు వద్దకు వచ్చిన పీఎఫ్ కార్మికులను వెనక్కు పంపారు. ఎందుకు విధులకు వెళ్ళకుండా అడ్డుకున్నారో తెలియని స్థితిలో పీఎఫ్ కార్మికులు ఉన్నారు. కోర్టు నిర్ణయం పీఎఫ్ కార్మికుల కుటుంబాలను రోడ్డున పడేసినట్లైంది.

బిల్ట్ కర్మాగారంలో కీలక పాత్ర పీఎఫ్ కార్మికులది ఒక విధంగా చెప్పాలంటే పీఎఫ్ కార్మికులు లేనిది బిల్ట్‌లో పూర్తి స్థాయిలో ఉత్పత్తి సాధ్యం కాదనే చెప్పాలి. ఒక్కొక్కరు సుమారు 10సంవత్సరాల నుండి 25సంవత్సరాలకు పైగా పీఎఫ్ కార్మికులుగా బిల్ట్‌లో వెట్టిచాకిరి చేశారు అయినా వారికి తక్కువ జీతాలు ఇచ్చేవారు. పీఎఫ్ కార్మికులను ఆదుకుంటామని మాటలు చెప్పిన రాజకీయ నాయకులు వారిని విధులకు నిలిపివేసిన తర్వాత వారికి మొఖం చాటేశారని ఎంత మంది మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీల వద్దకు వెళ్ళినా వారు అండగా ఉంటామని మాటలు చెప్పి తర్వాత పట్టించు కున్నది లేదని పీఎఫ్ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత 9సంవత్సరాల నుండి ఎప్పుడు బిల్ట్ ప్రారంభమవుతుందా అని ఎదురు చూస్తున్నామని చివరకు పీఎఫ్ కార్మికులకు యాజమాన్యం తీరని అన్యాయం చేసిందని ఇంత జరుగుతున్నా కార్మిక నాయకులు గానీ, రాజకీయ నాయకులు గానీ పీఎఫ్ కార్మికులకు జరిగిన అన్యాయం గురించి మాట్లాడటం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో రాజకీయ నాయకులు ఏవిధంగా ఓట్లు అడగటానికి వస్తారని ఎన్నికలు వస్తేనే తాము గుర్తుకు వస్తామా అని పీఎఫ్ కార్మికులు ప్రశ్నిస్తున్నారు. తమకు ఎవరు అండగా ఉంటారో వారికి మేము ఓట్లు వేసి గెలిపిస్తామని తమ సత్తా చూపుతామని పీఎఫ్ కార్మికులు నాయకులను హెచ్చరిస్తున్నారు. బిల్ట్‌లో పని చేసిన పర్మినెంట్ కార్మికులకు ఎన్‌సీఎల్‌టీ కోర్టు, యాజమాన్యం ఏవిధంగా సెటిల్‌మెంట్ చేసిందో అదే విధంగా పీఎఫ్ కార్మికులకు కూడా న్యాయ బద్దంగా సెటిల్‌మెంట్ చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. బిల్ట్‌ను ఎవరు టేకోవర్ చేసుకున్నా తమ బకాయిలు చెల్లించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా పీఎఫ్ కార్మికులకు నాయకులు అండగా నిలవాలని రావాల్సిన వేతన బకాయిలు ఇప్పించాలని యాజమాన్యాన్ని, ప్రభుత్వాన్ని, ప్రజా ప్రతినిధులను పీఎఫ్ కార్మికులు కోరుతున్నారు.

# గ్రామాభివృద్ధికి పాటుపడితే కేసు పెడుతున్నారు

చెన్నారావుపేట, జూన్ 26, ప్రభాతవార్త

తాను గ్రామాభివృద్ధి కోసం పాటుపడుతుంటే కావాలనే తనపై కేసులు పెడుతున్నారని స్థానిక గురిజాల గ్రామ సర్పంచ్ భర్త గొడిశాల సదానందం గౌడ్ పేర్కొన్నారు. విద్యుత్ స్థంబం విరగగా అధికారులు కేసులు పెట్టడం పట్ల ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఇట్టి ఖాళీ స్థలాన్ని గ్రామానికి చెందిన ఓ న్యాయవాది అన్యాక్రాంతం చేసేందుకు యత్నిస్తున్నాడన్నారు. అలాంటి స్థలంలో తాము గ్రామాభివృద్ధి కోసం నిర్వహించడం జరిగిందన్నారు.

# హనమాన్‌గుడి అభివృద్ధికి స్థల విరాళం



గూడూరు, జూన్ 26, ప్రభాతవార్త

గూడూరులోని హనమాన్ దేవాలయ అభివృద్ధి దృష్ట్యా ఆలయం పక్కనే తమకున్న కొంత స్థలాన్ని వేములపల్లి లక్ష్మణ్ కుటుంబ సభ్యులు విరాళంగా అందజేసినట్లు సనాతన శివాలయ కమిటీ ఛైర్మన్ ఏపూరు రవీందర్‌రెడ్డి, అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డిలతో పాటు కమిటి సభ్యులు తెలిపారు. ఈమేరకు సోమవారం లక్ష్మణ్ కుమారుడు మోహన్ సంబంధిత డాకు ్యమెంట్‌ను తమకు అందజేసినట్లు తెలిపారు. తమకు వారసత్వంగా సంక్రమించిన సదరు స్థలాన్ని ఆలయ అభివృద్ధి కొరకు కమిటీకి అప్పగించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసి ధర్మారెడ్డి, కమిటీ సభ్యులు గాదె సాగర్, పెసరి శివ పాల్గొన్నారు.

## మండలంలో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



తాడ్వాయి ప్రభాతవార్త:

వానాకాలంల సాగుకు పెట్టుబడి సాయంగా 70లక్షల మంది అన్నదాతలకు రైతుబంధు నిధులు రైతుల ఖాతాల్లో జమ కానున్నాయని ఈ సందర్భంగా మండలంలోని బీఆర్ఎస్ శ్రేణులు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మ ఛైర్మన్ దుర్గం రమణయ్య, మండల అధ్యక్షులు దండుగుల మల్లయ్య, మాజీ అధ్యక్షులు రాజశ్రీ, సర్పంచ్ మోహన్‌రావు, ఉపసర్పంచ్ ఇంద్రరెడ్డి, సీనియర్ నాయకులు యాదిరెడ్డి జైపాల్ రెడ్డి, కాయితీ లింగచారి, సోషల్ మీడియా ఇంచార్జ్ బందెల తిరుపతి, మల్లయ్య వసంతరావు, కోటి, సాంబయ్య, శ్రీను, రాంమూర్తి, బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.


## రైతుల ఖాతాల్లోకి రైతు బంధు విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త:

రైతుల ఖాతాల్లో రైతుబంధు విడుదల చేసినట్లు వెంటాపూర్ మండల అధ్యక్షులు రమణారెడ్డి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. వానాకాలం సంబంధించిన రైతుబంధు సోమవారం నుండి రైతుల ఖాతాల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం జమ చేస్తున్నారని, ఈ వానాకాలం పంట కోసం 70.54లక్షల మంది రైతులకు రూ.7.877 కోట్ల పెట్టుబడి సాయం సోమవారం నుంచి రైతుల ఖాతాల్లో జమ చేస్తుందని అన్నారు. రైతులకు పెట్టుబడి ఇచ్చి, వ్యవసాయానికి జవసత్వాన్ని ఇచ్చి, తెలంగాణను అన్నపూర్ణను చేసిన కర్షకహితుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. రైతు లోకం హృదయపూర్వక ధన్యవాదాలు చెబుతున్నదని కొనియాడారు.

## చదువుకు పేదరికం అడ్డుకాకుడదు

**-పేద విద్యార్థిని హాస్టల్‌లో చేర్పించిన సబ్ రిజిస్ట్రర్ తస్లీమా**



వెంకటాపూర్(రామప్ప) ప్రభాతవార్త:

చదువుకు పేదరికం అడ్డుకాకూడదని, చదువే అన్నిటికీ మార్గం చూపిస్తుందని ములుగు, భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రర్ తస్లీమా మహ్మద్ అన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన నవ్య అనే విద్యార్థినిని హాస్టల్‌లో తస్లీమా చేర్పించారు. సోమవారం దగ్గరలో ఉన్నా కస్తూర్బా హాస్టర్ ప్రిన్సిపాల్‌తో తస్లీమా మాట్లాడి అడ్మిషన్ ఇప్పించారు. చదువుకు ఎలాంటి భేదాలు ఉండవని, చదువే ప్రతి సమస్యకు పరిష్కారం చూపు తుందని తస్లీమా అన్నారు. చదువుతోనే పేదరికం దూరమవుతుందని అన్నారు. విద్యార్థినికి స్కూల్ బ్యాగు, దుస్తులను తస్లీమా అందించారు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి..

## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదేశించారు. సోమవారం జనగామ కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్‌తో కలిసి ప్రజావాణి నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని తమ పరిధిలో లేని విషయాలకు దరఖాస్తుదారులకు తగిన సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో జఫర్‌గడ్ మండలకేంద్రానికి చెందిన పులి లచ్చయ్య తమ భూమిపై కోర్టు ఇంజక్షన్ ఆర్డరు ఉన్నా రిజిస్ట్రేషన్ చేశారని, అట్టి రిజిస్ట్రేషన్ రద్దు చేయాల్సిందిగా కోరారు. జనగామ మండలం పెద్దరామంచర్లకు చెందిన గూడ బుచ్చిరెడ్డి పట్టేదారుపాసుబుక్కులు మంజూరు చేయాల్సిందిగా దరఖాస్తు చేసుకున్నారు. జనగామ పట్టణం గిర్నిగడ్డకు చెందిన శౌర్య తనకు పెన్షన్ మంజూరు అయ్యిందని, వేలిముద్రల సమస్య వలన పెన్షన్ రావడం లేదని అట్టి సమస్యను పరిష్కరించాలని దరఖాస్తు చేశారు. చెన్నూరుకు చెందిన గౌడసహకార పరపతి సంఘం అధ్యక్షుడు రెండుపదవులు నిర్వహిస్తున్నారని వెంటనే తొలగించాలని దరఖాస్తు చేశారు. బచ్చన్నపేట మండలం కట్కూరుకు చెందిన బూడిద ఆండాలు నిరుపేద మహిళను అని దివ్యాంగుడైన కుమారుడు ఉన్నాడని తనకు అంత్యోదయ కార్డు మంజూరు చేయాల్సిందిగా దరఖాస్తు చేశారు. తెలంగాణ పశుమిత్రుల వర్కర్స్ యూనియన్ వేతనాలు మంజూరు చేయాల్సిందిగా దరఖాస్తు చేశారు. సోమవారం ప్రజావాణిలో రెవెన్యూశాఖకు సంబంధించి 50, పంచాయతీరాజ్‌కు సంబంధించిన దరఖాస్తులు ఏడు, సివిల్‌సప్లయ్‌కి చెందిన రెండు, పురపాలక సంఘంకు చెందినవి నాలుగు తదితర శాఖలతో కలిసి మొత్తం 71దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో ఘన్‌పూర్ ఆర్డీవో కృష్ణవేణి, డీపీవో రంగాచారి, సీపీవో ఇస్మాయిల్, డీఏవో వినోద్‌కుమార్, ఎస్సీడీసీఎల్ ఎస్ఈ వేణుమాధవ్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ యతేశాం అలీ, అన్నివిభాగాల అధికారులు పాల్గొన్నారు.







# సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

## కలెక్టర్ సిక్తాపట్నాయక్



ప్రభాతవార్త- హన్మకొండ: ప్రజావాణిలో వస్తున్న దరఖాస్తులను ఆలస్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణిలో జిల్లాలోని వివిధ శాఖలకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్, డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాసరావు, డీపీవో జగదీశ్వర్‌లు ఇట్టి దరఖాస్తులను తీసుకొని వీటిపై స్పందించి వెంటనే తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయా శాఖల అధికారులకు సూచించారు. ఈ ప్రజావాణిలో మొత్తం 180 దరఖాస్తులు వచ్చాయని తెలియజేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డీఎంహెచ్‌వో సాంబశివరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మాధవిలత, డీఎంహెచ్‌డబ్ల్యూవో శ్రీను, ఏడీ సర్వే ల్యాండ్ రికార్డు ప్రభాకర్, డీడబ్ల్యూవో మధురిమ, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ క్రీడలకు ముగ్గురు చిన్నారులు ఎంపిక

గార్ల, జూన్26 ప్రభాతవార్త: గార్ల బాస్కెట్‌బాల్ క్లబ్ నుండి జీవంచిపల్లికి చెందిన ఉప్పరి శ్రీవేక్ సిద్దార్థ, ఉప్పరి ధనుష్‌సిద్దార్థ, మారేడి రోహిత్ జూనియర్ విభాగం నుండి రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ క్రీడలకు ఎంపికైనట్లు బాస్కెట్ బాల్‌క్లబ్ సోమవారం ఒకప్రకటనలో తెలిపారు. ఈనెల28 గురువారం హైదరాబాద్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ క్రీడలలో వారు పాల్గొని పోటీపడనున్నారని తెలిపారు. గార్లబాస్కెట్ బాల్ క్రీడాక్లబ్ నుండి గతనెలలో ఇద్దరు, ఈనెలలో ముగ్గురు క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో ఎంపికకావడం జరిగిందని తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఎదురుగా బాస్కెట్‌బాల్ కోర్టు పూర్తిస్థాయిలో కాకపోయినా ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్నారని, కొంతమంది దాతల సహకారంతో కొంతమేరకు కోర్టుపూర్తి కావస్తుందని దాతలు ముందుకు వచ్చి పూర్తి నిర్మాణానికి సహకరించి క్రీడాకారులను ప్రోత్సహించాలని క్లబ్ కోరుకుంటుంది. గార్ల నుండి రాష్ట్రస్థాయిలో బాస్కెబాల్ నుండి ఎంపికకావడం పట్ల ఎస్సై బాణోత్ వెంకన్న, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శీలంశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పిఈటిగా పనిచేసిన విశ్రాంత పిఈటి రామన్నసార్, బాస్కెట్ బాల్ క్లబ్ సెక్రటరీ, శిక్షణనిపుణులు సీనియర్ బాస్కెట్‌బాల్ క్రీడాకారులు సూత్రపు జయశంకర్, రెడ్డిమల్ల ఉమేష్, ఉప్పరి శ్రీనివాసరావు, కత్తుల ప్రశాంత్, బూర్ల చంద్రశేఖర్, గిన్నారపు శేఖర్, ఏనుమల్ల రాజశేఖర్, తోడేటి రాము, మహేష్, అలవాల పవన్‌కుమార్, తదితరులు హర్షం వ్యక్తం చేసి అభినందించారు.







# ఝార్ఖండ్ డాక్టరేట్ పొందిన అధ్యాపకురాలు చార్లీ



గార్ల, జూన్26 ప్రభాతవార్త: మహబూబాబాద్ జిల్లా, గార్లమండల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కాంట్రాక్టు అధ్యాపకురాలుగా విధులు నిర్వహిస్తున్న డి.చార్లీ ఝార్ఖండ్‌కు చెందిన రాధాగోవింద యూనివర్సిటీలో పొలిటికల్ సైన్స్ విభాగంలో డాక్టరేట్ పొందినట్లు డి.చార్లీ సోమవారం ఒకప్రకటలో పేర్కొన్నారు. సినారియో ఆఫ్ ఉమేన్ ఎంపవర్మెంట్ రిగార్డింగ్ పొలిటికల్ ఆస్పెక్ట్స్ ఆఫ్ జమ్మూ అండ్ కాశ్మీర్ అనే అంశంపై అసోసియేట్ ప్రొఫెసర్ హరీష్‌కుమార్ వైష్ పర్యవేక్షణలో ఆమె పరిశోధన చేసినట్లు తెలిపారు. పరిశోధన చేసి సమర్పించిన గ్రంధానికి డాక్టరేట్ ప్రదానం చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ అశోక్‌కుమార్ తెలిపినట్లు పేర్కొన్నారు. పరిశోధనకు సహకరించిన ప్రొఫెసర్లకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకురాలుగా పనిచేస్తు డాక్టరేట్ పట్టా పొందడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ ఆరెం. నర్సమ్మ, అధ్యాపకబృందం, అధ్యాపకేతర సిబ్బంది హర్షం వ్యక్తం చేసి అభినందించారు.

# మట్టి దందాలో స్మగ్లర్లతో జత కట్టేనా..?

అర్ధరాత్రి అక్రమ మట్టి రవాణా..

ఆదివారం సెలవు దినంతో అక్రమార్కులకు పంట

అనుమతుల్లేవు అంటూ అధికారుల మీనామేషాలు..

అక్రమ మట్టి రవాణా వెనుక మతులబు ఏందో..

అధికారుల కనుసన్నాల్లోనే మట్టి రవాణా అని వినికిడి



మహాముత్తారం, జూన్ 26, ప్రభాతవార్త: మహాముత్తారం మండలకేంద్రంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ట్రాక్టర్ల ద్వారా మట్టి రవాణాను మట్టి మాఫియా స్మగ్లర్లు కొనసాగిస్తున్నారు. పొద్దంతా వ్యవసాయ పనులు, కూలీల పనులకు వెళ్లొచ్చి విశ్రాంతి తీసుకుందామనుకుంటే ట్రాక్టర్ల మోతతో కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారని మండల వాసులు వాపోతున్నారు. ఇంతా బాహాటంగా మట్టి దందా సాగుతూంటే అధికార యంత్రాంగం మాత్రం మేము ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని తెల్పిచెప్పడం గమనార్హం. మట్టి తవ్వకాలను జేసిబిలతో లోతుగా తీస్తూ లోయలు మాదిరిగా తవ్వుతూ సొమ్ము చేసుకుంటూ వాటాల రూపకంలో పాలువంచు కుంటున్నారు. ఇందులో ఏఅధికారికి ఎంత వాటానో దేవుడెరుగు అన్నట్లు జనం మాటగా ఉంది. అధికారులకు మాముళ్లు ఇవ్వనిదే మట్టి రవాణా జరుగుతుందా అంటే అతిశయోక్తి లేదు. ఇంత పెద్ద ఎత్తున మట్టి రవాణా జరుగుతుంటే అధికారుల దృష్టికి తీసుకెళ్లిన కానీ మట్టి రవాణాను ఏఅధికారి కూడా నివారించడం లేదంటే అమ్యామ్యల పనే అయ్యి ఉంటుందని జనం జుగుబ్స వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం వస్తే చాలు ఇసుక ట్రాక్టర్ల మోతకు, వారి వేగానికి ఇండ్ల నుండి పిల్లలు బయటకు రాలేని పరిస్థితి మహాముత్తారం మండలకేంద్రంలో నెలకొంది. ఇంతటి మాఫియా జరుగుతున్నా కానీ స్మగ్లర్లతో జత కట్టి మాకేంటిలే అన్న చందంగా సంబంధిత అధికారులు, సిబ్బంది ఉండిపోవడంతో ప్రజలు వారి వ్యవహార శైలి పట్ల అసహించుకుంటున్నారు. ఇప్పటికైనా మట్టి మాఫియా ఆగడాలను నిలువరించే విధంగా చర్యలు చేపట్టాలని లేని పక్షంలో జిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడం ఖాయమని మండల ప్రజలు హెచ్చరిస్తున్నారు.

# మాదకద్రవ్యాలపై అవగాహన ర్యాలీ



వెంకటాపురం(నూగూరు),జూన్23,ప్రభాతవార్త: అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేఖ దినోత్సవం పురస్కరించుకొని స్థానిక పోలీస్‌లు,సీఆర్పీఎఫ్ అధ్వర్యంలో సోమవారంనాడు మాదకద్రవ్యాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా సిఆర్పీఎఫ్ సిఐ విజయ్‌కుమార్ మాట్లాడుతూ యువత చెడువ్యసనాలకు దూరంగా ఉండాలని యుక్తవయస్సులోనే ఇటువంటి వాటికి అలవాటు పడుతూ శారీరక ఇబ్బందులకు గురి అవుతారు అన్నారు.మత్తుకి అలవాటు పడడం ద్వారా ఎంతోమంది జీవితాలు రోడ్డున పడ్డాయి అని వీటి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు అనంతరం ప్రధానరహదారి వెంబడి నినాదాలతో ర్యాలీ నిర్వహించారు ఈకార్యక్రమంలో ఎస్సై తిరుపతిరావు,ఏఎస్సై రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.